


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## తుని కేసు తిరగదోడే ఉద్దేశం లేదు

- ప్రభుత్వం స్పష్టీకరణ

4

# పోటెత్తుతోన్న ఉత్సాహం!



- యోగా డేపై ప్రజా స్పందన సంతృప్తినిస్తోంది
- 21న విశాఖ కేంద్రంగా గిన్నీస్ రికార్డు యోగా
- 5 లక్షలమంది పాల్గొనేలా పక్కాగా ఏర్పాట్లు చేయాలి
- ట్రాఫిక్ సహా ఏ ఇబ్బందీ తలెత్తకూడదు..
- అందరూ నిర్దేశిత ప్రాంతానికి చేరుకునేలా సూచనలు
- 21కి సన్నద్ధంగా రెండుసార్లు భారీ ప్రీ ఈవెంట్లు..
- 7న రాష్ట్రవ్యాప్తంగా యోగా డే అవగాహనా ర్యాలీలు
- 14న లక్ష ప్రాంతాల్లో యోగా సాధనకు ఏర్పాట్లు
- యోగా డేపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

2




## కోహ్లి టీమ్‌కే కిరీటం

- 18 ఏళ్ల నిరీక్షణకు తెర

- ఐపీఎల్-2025 విజేత ఆర్సీబీ

కింగ్ కోహ్లి జట్టు సాధించింది. ఆర్సీబీ అభిమానుల 18 ఏళ్ల ఎదురుచూపులు ఫలించాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ –2025) విజేతగా అవతరించింది. స్టార్‌బ్యాటర్ విరాట్ కోహ్లి కల నెరవేరటంతో మైదానంలో తీవ్ర భావోద్వేగానికి గురై కంట తడి పెట్టాడు. బెంగళూరు జట్టు సభ్యులందరూ కోహ్లిని ఆలింగనం చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. బెంగళూరు జట్టు తొలిసారి ఐపీఎల్ టైటిల్ సాధించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మంగళవారం జరిగిన ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై 7 పరుగుల తేడాతో గెలుపొందింది. దీంతో బెంగళూరు అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణించడంతో ఆర్సీబీ ట్రోఫీ దక్కించుకుంది.

## త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్



- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దండి
- వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయండి
- తొలిదశలో కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం ఎయిర్ పోర్టుల నిర్మాణం
- పీపీపీ విధానంలో రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ
- జాతీయ రహదారులతో అన్ని రాష్ట్ర రహదారులు అనుసంధానం
- పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2

## ఆర్మీ జవాను భూ సమస్యను పరిష్కరించిన మంత్రి నారా లోకేష్



- న్యాయం చేయాలంటూ కశ్మీర్ నుంచి జవాన్ సెల్ఫీ వీడియో
- తక్షణమే స్పందించి అండగా నిలిచిన మంత్రి
- మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన జవాన్ కుటుంబ సభ్యులు

3




## జగన్ గో బ్యాక్..!

- గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లకు పరామర్శా?
- తెనాలిలో నిరసనల సెగ
- అడుగడుగునా అడ్డుకున్న దళితులు

4

### దళితుల పట్ల జగన్ మొసలి కన్నీరు

- గంజాయి బ్యాచ్ పై పోలీసులు చర్యలు తీసుకోవడం తప్పా

- మంత్రి డోలా మండిపాటు

3

## వెన్నుపోట్లు, గొడ్డలివేట్లు జగన్‌కే చెల్లు

- ఇటు ప్రజలకు, అటు కుటుంబ సభ్యులకు నమ్మకద్రోహం



- జగన్ తాతకాలంలోనే వెన్నుపోట్లకు నాంది
- హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- ఏ ముఖం పెట్టుకుని వెన్నుపోటు దినం పాటిస్తారు
- జగన్‌ను నిలదీసిన పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి

5

### వెన్నుపోటుకి బ్రాండ్ అంబాసిడర్ జగన్

- ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకూ ద్రోహం

- మంత్రి సుభాష్ ఘాటు విమర్శలు

4

## నేరగాళ్లకు పరామర్శ..

జగన్ దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట

- డిప్యూటీ స్పీకర్ రఘురామ విమర్శ

3

### జగన్‌ను గంజాయి, బ్లేడ్ బ్యాచ్ గౌరవాధ్యక్షుడిగా నియమించాలి

- ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ఎద్దేవా

7

### జగన్ ప్రాయశ్చిత్తదినం జరుపుకోవాలి

- మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా

4

### జగన్‌వన్నీ అబద్ధాలు, అవాస్తవాలే

- ఆర్థిక పరిపాలనపై మాట్లాడే అర్హత లేదు

ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలయపాలెం విమర్శ

7

# త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్

- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దండి
- వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయండి
- తొలిదశలో కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం ఎయిర్ పోర్టుల నిర్మాణం
- పీపీపీ విధానంలో రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ
- జాతీయ రహదారులతో అన్ని రాష్ట్ర రహదారులు అనుసంధానం
- పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం, రామయపట్నం, మూలపేట పోర్టుల మొదటి దశ పనులు, అలాగే కాకినాడ గేట్‌వే పోర్టు పనులు వచ్చే ఏడాది డిసెంబర్ నాటిం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధే లక్ష్యంగా త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులూ అదే సమయానికి పూర్తికావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు రాష్ట్ర సంపదగా అభివర్ధిస్తూ.. వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. పోర్టుల ఆపరేషన్– మెయింటెనెన్స్‌పైనా అధికారులతో చర్చించారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా... ఆ ప్రాంతానికి మరింత ఆదాయం సమకూర్చేలా ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు.

### గిరిజన ప్రాంతాల్లో హెలీ పోర్టులు

రాష్ట్రంలో కొత్తగా నిర్మించతలపెట్టిన కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం(పలాస) ఎయిర్ పోర్టుల నిర్మాణం ముందుగా చేపట్టాలని సీఎం అధికారులకు నిర్దేశించారు. రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మొత్తం కలిపి 20కి తగ్గకుండా, అలాగే 14 ఎయిర్ పోర్టులుండేలా చూడాలని సూచించారు.ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టాలని, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సూచించారు.ద

పీపీపీ విధానంలో వీటిని అభివృద్ధి చేయాలని దిశానిర్దేశం చేశారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధే లక్ష్యంగా త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాల ని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చెందేలా హెలీ పోర్టుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### శరవేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం

మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తి కాగా, వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు నివేదిక ఇచ్చారు. రామయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89శాతం,మూలపేట పోర్టు మొదటి దశ పనులు 46.59శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92శాతం పూర్తయ్యాయని వివరించారు. అలాగే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72శాతం, నిజాం పట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు.

# పోటెత్తుతోన్న ఉత్సాహం!




- యోగా డేపై ప్రజా స్పందన సంతృప్తినిస్తోంది
- 21న విశాఖ కేంద్రంగా గిన్నీస్ రికార్డు యోగా
- 5 లక్షలమంది పాల్గొనేలా పక్కాగా ఏర్పాట్లు చేయాలి
- ట్రాఫిక్ సహా ఏ ఇబ్బందీ తలెత్తకూడదు..
- అందరూ నిర్దేశిత ప్రాంతానికి చేరుకునేలా సూచనలు
- 21కి సన్నద్ధంగా రెండుసార్లు భారీ ప్రీ ఈవెంట్లు..
- 7న రాష్ట్రవ్యాప్తంగా యోగా డే అవగాహనా ర్యాలీలు
- 14న లక్ష ప్రాంతాల్లో యోగా సాధనకు ఏర్పాట్లు
- యోగా డేపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): ఏపీలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా డే కార్యక్రమనికి ప్రజా సన్నద్ధం, స్పందన చూస్తుంటే ఎంతో ఉత్సాహం కలుగుతోంది సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈనెల 21న విశాఖ కేంద్రంగా ఏపీలో నిర్వహిస్తోన్న అంతర్జాతీయ యోగా డేకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతోన్న విషయం తెలసిందే. మంగళవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో యోగా డే కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామి, సత్యకుమార్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు. సమీక్షలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు జరిగిన రిజిస్ట్రేషన్లు, జిల్లాల్లో జరుగుతున్న యోగా సాధన కార్యక్రమాల్లో ప్రజా భాగస్వామ్యం సంతృప్తికరంగా ఉందన్నారు. పూర్తిస్థాయి సన్నద్ధతతో, అత్యధిక ప్రజా భాగస్వామ్యంతో యోగా నిర్వహించి గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించాలనే లక్ష్యాన్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. జూన్ 21న విశాఖలో 5 లక్షలమంది పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పక్కాగా జరగాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాక సందర్భంగా ట్రాఫిక్ పరంగా ఆంక్షలుంటాయని... వీటిని దృష్టిలో పెట్టుకుని ఇబ్బంది లేకుండా ఏరాట్లు చేపట్టాలని సూచించారు. అన్ని ప్రాంతాలనుంచి ప్రజలు యోగా డే కార్యక్రమానికి వస్తారని... ఎవరు ఎటు వెళ్లాలి... ఎక్కడ కార్యక్రమంలో పాల్గొనాలనే విషయంలో ముందుగానే గైడ్ చేయాలని సీఎం పేర్కొన్నారు. ట్రాఫిక్ సహా ఏ ఇబ్బందీ తలెత్తకూడ దని, అందరూ నిర్దేశించిన ప్రాంతానికి చేరుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు. యోగా డే కంటే ముందు రెండుసార్లు రాష్ట్రస్థాయిలో భారీగా ప్రీ ఈవెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 7న ప్రతి గ్రామంలో, ప్రతి ప్రాంతంలో యోగా డే అవగాహనా ర్యాలీలు నిర్వహిస్తారు. 14న రాష్ట్రంలో లక్ష ప్రాంతాల్లో యోగా ప్రాక్టీస్ చేస్తారు. ప్రతి విద్యా సంస్థతోపాటు అవకాశం ఉన్న అన్ని సంస్థలు, ప్రాంతాల్లో 14న యోగా నిర్వహించి యోగా డేకు ప్రజలను సిద్ధం చేస్తారు. తద్వారా యోగా డే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనేలా చేయాలని సీఎం సూచించారు. యోగా మంత్‌లో భాగంగా ఇప్పటి వరకు వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాలను, యోగా డే నిర్వహణకు తీసుకుంటు న్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు. రోజుకో థీమ్‌తో వివిధ వర్గాల ప్రజలతో జిల్లాల్లో నిర్వహిస్తోన్న కార్యక్రమాలకు వస్తున్న స్పంద నను అధికారులు వివరించగా... సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. 21న విశాఖలో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా చూసేందుకు జర్మన్ హ్యాంగర్లతో మరో వేదిక సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.

### ప్రతి గ్రామం నుంచి యోగా రిజిస్ట్రేషన్లు

ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు వివరిస్తూ...'పతి గ్రామం నుంచి యోగాలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. యోగా కార్యక్రమంలో మూడు రోజులపాటు పాల్గొనేవారికి సర్టిఫికెట్లు ఇస్తున్నాం. యాప్ ద్వారా కూడా ప్రజలు యోగా సర్టిఫికెట్ పొందవచ్చు. విద్యా ర్థులు, మహిళలు, డ్వాక్రా సంఘాలు, సామాన్య ప్రజలు... ఇలా అన్ని వర్గాలు విశాఖ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రెండు కోట్లమంది రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో యోగా కార్యక్రమంలో పాల్గొంటారని అంచానా వేస్తున్నాం. రెండు కోట్లమందికి రిజిస్ట్రేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా... ఇప్పటి వరకు 1.77 కోట్లమంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. మొత్తం 2,600మంది మాస్టర్ ట్రైనర్లు సిద్ధంచేయాలని లక్ష్యం పెట్టుకోగా... 5,353 మందిని గుర్తించాం. వీళ్లద్వారా 1.25 లక్షల మందిని ట్రెయిన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా... 1.48లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చారు. మూడు రోజులపాటు యోగా సాధన చేసిన వారికి ఆటోమేటిక్‌గా సర్టిఫికెట్ వేళ్లేలా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా కాంపిటేషన్స్ విషయంలో కూడా అనుకున్న మేర లక్ష్యాలను చేరుకున్నామని" సీఎం చంద్రబాబుకు కృష్ణబాబు వివరించారు.

# ఆర్మీ జవాను భూ సమస్యను పరిష్కరించిన మంత్రి నారా లోకేష్

- న్యాయం చేయాలంటూ కశ్మీర్ నుంచి జవాన్ సెల్ఫీ వీడియో
- తక్షణమే స్పందించి అండగా నిలిచిన మంత్రి
- మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన జవాన్ కుటుంబ సభ్యులు





అమరావతి (చైతన్యరథం): దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడే ఆర్మీ జవాన్‌కు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. శ్రీసత్యసాయి జిల్లా అమరాపురం మండలం కె.శివరంలో తన భార్య తల్లిదండ్రులకు చెందిన రెండెకరాల భూమిని కబ్జా చేశారంటూ రాష్ట్రానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ డి.నరసింహమూర్తి జమ్మూకశ్మీర్ నుంచి సెల్ఫీ వీడియో విడుదల చేయడం సంచలనం రేపింది. అమరాపురం మండలం ఉదుకూరుకు చెందిన నరసింహమూర్తి దేశ సరిహద్దుల్లో జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వైసీపీ హయాంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన నాగరాజు అనే వ్యక్తి తమ భూమిని కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలంటూ సెల్ఫీ వీడియో ద్వారా మంత్రి నారా లోకేష్‌కు జవాన్ విజ్ఞప్తి చేశారు.

సదరు వీడియోపై తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్.. భూ సమస్యను పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు సర్వే జరిపి పోలీసుల సమక్షంలో హద్దులు నిర్ణయించడంతో ఆ భూ సమస్య పరిష్కారమైంది. మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని తమకు అండగా నిలవడం పట్ల జవాన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ఉండవల్లి క్యాంపు కార్యాలయలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మంగళవారం సినీ హీరో అక్కినేని నాగార్జున కలిశారు. చిన్నకొడుకు అఖిల్ వివాహ ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందించి కొద్దిసేపు ముచ్చటించారు.

# నేరగాళ్లకు పరామర్శ.. జగన్ దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట

## - డిప్యూటీ స్పీకర్ రఘురామ విమర్శ

అమరావతి (చైతన్యరథం): నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ట అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. అమరావతిలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్ లాంటి వారిని చూసే వచ్చిందన్నారు. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా జగన్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా అని ప్రశ్నించారు. నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప



ఇంకేమీ చేయలేమని అని రఘురామ ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు, హత్యలకు గురైన దళితుల కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. ఈ నెల 4వ తేదీ బుధవారం వెన్నుపోటు దినంగా జరపాలనే జగన్ నిర్ణయాన్ని రఘురామ ప్రస్తావిస్తూ.. తనకు ఓటేయని ప్రజలను అవమానిస్తున్నట్లుగా జగన్ తీరు ఉందని రఘురామ తప్పుబట్టారు. కచ్చితంగా గత ఏడాది జూన్ 4వ తేదీనే ఎన్నికల ఫలితాలు వచ్చి జగన్‌కు గట్టిగా బుద్ధిచెబుతూ ప్రజలు ఇచ్చిన తీర్పు వెల్లడయిందని రఘురామ గుర్తుచేశారు.

# దళితుల పట్ల జగన్ మొసలి కన్నీరు

- గంజాయి బ్యాచ్‌పై పోలీసులు చర్యలు తీసుకోవడం తప్పా
- నేరస్థులను ప్రోత్సహించి సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు
- రౌడీలకు, గూండాలకు కులాలు అంటగట్టి రాజకీయం చేస్తారా
- వైసీపీ పాలనలో దళితులపై దమనకాండకు అంతేలేదు
- నాడు జగన్ ఎందుకు నోరు మెదపలేదు
- ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి హింసించిన చరిత్ర జగన్‌ది
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మండిపాటు

అమరావతి (చైతన్యరథం): దళితుల పట్ల వైసీపీ అధినేత జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. మంగళవారం తాడేపల్లిలోని తన నివాసంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... వైసీపీ హయాంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు లెక్కలేనన్ని జరిగితే వారిలో ఏ ఒక్క బాధితుడినీ పరామర్శించని జగన్ నేడు గంజాయి బ్యాచ్ ని పరామర్శించేందుకు తెనాలి వెళ్లడం ఏమిటని ప్రశ్నించారు. గంజాయి బ్యాచ్ పై పోలీసులు చర్యలు తీసుకోవడం తప్పా? శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా? నేరస్తులను ప్రోత్సహించి జగన్ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు? రౌడీలకు, గూండాలకు కులాలు అంటగట్టి రాజకీయం చేస్తారా? 5 ఏళ్ల వైసీపీ పాలనలో దళితులపై హత్యలు, అత్యాచారాలు జరిగితే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఎందుకు నోరు మెదపలేదు? దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుపై జగన్ ఏం చర్యలు



తీసుకున్నారు ? నాడు కనీసం సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యుల్ని జగన్ పరామర్శించారా? కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ని పిచ్చివాడని ముద్రవేసి ప్రాణాలు తీసిన పాపం మీది కాదా ? జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో అత్యాచారానికి గురైన దళిత మహిళ నాగమ్మ కుటుంబాన్ని పరామర్శించకపోగా పరామర్శకు వెళ్లిన టీడీపీ ఎస్సీ నేతలపైనే ఎస్సీ అట్రాసిటీ కేసులు పెట్టి హింసించిన చరిత్ర జగన్‌ది. నాడు అనంతపురం జిల్లాలో దళిత సిఐ ఆత్మహత్యకు పాల్పడ్డానికి కారణం ఎవరు? ఆ సిఐ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు? వైసీపీ హయాంలో దళిత మహిళలపై దాడుల్లో రాష్ట్రాన్ని దేశంలోనే మెదటి స్థానంలో నిలిపిన ఘనత జగన్‌దే. వైసీపీ హయాంలో దళితులపై దాడులు చేసిన కేసుల్లో ముద్దాయిలంతా ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులే. జగన్ నాడు వారిపై ఏం చర్యలు తీసుకున్నారు? జగన్ మాయ మాటలు దళితులు నమ్మే పరిస్థితి లేదు. దళితుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, జగన్ ఇకనైనా కుట్ర రాజకీయాలు మానుకోవాలని మంత్రి డోలా హితవు పలికారు.

# వెన్నుపోటుకి బ్రాండ్ అంబాసిడర్ జగన్

- ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకూ ద్రోహం
- కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 70 శాతం హామీల అమలు
- ప్రజాదృష్టిని మళ్లించడానికి ధర్నాలు, ఆరోపణలు
- మంత్రి సుభాష్ ఘాటు విమర్శలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలనే కాకుండా, సొంత తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిన సంస్కృతి జగన్మోహన్ రెడ్డిదేనని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా విమర్శించారు. తాడేపల్లిలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను, ఆస్తుల కోసం తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన ఘన చరిత్ర జగన్ రెడ్డిదేనని ఆక్షేపించారు. సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లను విమర్శించే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. జగన్ పరిపాలనలో ఏడాదిలో 10 శాతం హామీలు కూడా అమలు చేయలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో 70 శాతం హామీలను నెరవేర్చిందన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ జగన్, ఆయన పార్టీ అన్నారు. ఎత్తుకొని పెంచిన సొంత బాబాయిని గొడ్డలి పోటుతో హత్య చేసిన వారిని కాపాడుతూ బాబాయ్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని, మద్యపాన నిషేధంపై మాట తప్పి విషపూరితమైన నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాలను హరించారని, మెగా డీఎస్సీపై మాట తప్పి నిరుద్యోగ యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్‌లు రద్దు చేసి కార్మికులు, పేద ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 70 శాతం హామీలు నెరవేర్చామన్నారు. కూటమి ఎన్నికల హామీలలో పకటించిన మేరకు ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచి ప్రతినెలా 1వ తేదీనే అవ్వాతాతలకు ఇంటివద్దనే అందజేస్తున్నామన్నారు. 16,347 డీఎస్సీ పోస్టులపై మొదటి సంతకం చేసి మొదటి మాట నిలబెట్టుకున్నామన్నారు. రూ. 2684 కోట్ల రూపాయలతో దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. అధికారం చేపట్టిన వెంటనే రూ.1200 కోట్లతో 20 వేల కిలోమీటర్ల మేర రోడ్లపై గుంతలు పూడ్చి రోడ్లు బాగు చేసామన్నారు. వర్షాల వల్ల పాడైన రోడ్లను మరమ్మత్తులు చేస్తున్నామని, మత్స్యకారులను దెబ్బతీసే 217 జీవోని రద్దుచేసి మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ. 20 వేల ఆర్థిక సహాయం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందించామన్నారు. 203 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించి, 21 దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చెత్తపన్ను రద్దు చేశామని, ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు రూ. 47,456 కోట్లు కేటాయించి నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం 25 వేల రూపాయలకు పెంచామన్నారు. చేనేతలకు జీఎస్టీ రద్దుచేసి పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల, హ్యాండ్లూమ్స్ కు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని తెలిపారు. తొలి ఏడాదిలోనే హామీలను నెరవేర్చిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా శరవేగంతో అభివృద్ధి చేస్తూ త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిదేనని ప్రశంసించారు. జగన్ వెన్నుపోటు రాజకీయాలు, కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ ముఠా దుష్ప్రచారాలు, కుట్రలు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. జగన్ ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపాలని, దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి మంత్రి లోకేష్‌తో డిబేట్‌కు సిద్ధమా అని సవాల్ విసిరారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం జగన్‌దే నన్నారు. నా ఎస్సీలు, ఎస్టీలు,నా బీసీలు అంటూ కపట ప్రేమ నటించి వారి సంక్షేమ పథకాలన్నీ ఎత్తివేసిన అసలు సిసలైన వెన్నుపోటుదారుడు జగన్ రెడ్డి అని మంత్రి సుభాష్ ఆక్షేపించారు.

## జగన్ ప్రాయశ్చిత్తదినం జరుపుకోవాలి

**- మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా**



అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలకు చేసిన మోసానికి జగన్మోహన్‌రెడ్డి నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని.. కానీ వెన్నుపోటు దినమంటూ డ్రామాలు ఆడుతున్నారని రెవెన్యూ మంత్రి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం మీడియాతో మంత్రి అనగాని మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. సరిగ్గా ఏడాది క్రితం వెల్లడయిన ఎన్నికల ఫలితాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు ప్రజలు ముగింపు పలికారని మంత్రి గుర్తుచేశారు. ప్రజలను వేధించిన సైకో నేతకు చాచి కొట్టినట్లు బుద్ధి చెప్పారని అన్నారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4వ తేదీని వైసీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలును చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని.. అందుకే అలవాటు ప్రకారం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లెళ్లకే వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఆయన ఇదే వైఖరితో కొనసాగితే వైసీపీ పరిస్థితి గుండుసున్నాకు చేరుకుంటుందని మంత్రి అనగాని అన్నారు.

## తుని కేసు తిరగదోడే ఉద్దేశం లేదు

**- ప్రభుత్వం స్పష్టీకరణ**

అమరావతి (చైతన్యరథం): తుని రైలు దగ్ధం ఘటనలో నమోదైన కేసును తిరగదోడే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కేసును కొట్టి వేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచన లేదని స్పష్టం చేసింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి రాగానే అప్పీల్ ఆలోచన విరమించుకోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

ఏ స్థాయిలో ఆమోదంతో ఈ ఫైల్ నడిచిందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కేసుపై ఆర్పీఎఫ్ సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్లు అధికారులు గుర్తించారు. సున్నితమైన ఇలాంటి అంశాలపై అలసత్వాన్ని ఉపేక్షించేది. లేదని అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది.

తుని కేసును కింది కోర్టు కొట్టివేయడంతో హైకోర్టుకువెళ్లాలంటూ సోమవారం ఇచ్చిన ఉత్తర్వులపై మంగళవారం ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

## జగన్ గో బ్యాక్..!

- గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లకు పరామర్శా?
- తెనాలిలో నిరసనల సెగ
- అడుగడుగునా అడ్డుకున్న దళితులు

తెనాలి (చైతన్యరథం): ముఖ్యమంత్రిగా పనిచేశాననే ఇంగితం కూడా లేకుండా గంజాయి బ్యాచ్‌ను, రౌడీషీటర్లను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్‌మోహన్‌రెడ్డికి అక్కడ భారీగా నిరసన సెగ తగిలింది. గంజాయి అమ్మకం, గంజాయి వినియోగం... ఆ మత్తులో మహిళలపై వేధింపులు, హింసాత్మక దాడులు... ఇలాంటి అరాచకాలు చేస్తున్న రౌడీ షీటర్లకు, సంఘవిద్రోహ శక్తులకు మద్దతు పలికేందుకు వస్తావా.. తెనాలి రావద్దు... గో బ్యాక్.. అంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'గంజాయి మామ' జగన్ పర్యటనను అడ్డుకున్నారు. గంజాయి మత్తులో హత్యలు చేసేవారిని, అత్యాచారాలు చేసినవారిని, గంజాయి స్మగ్లర్లని , రౌడీ షీటర్లని, భూకబ్జాదారులను, నేరస్థులను, ఓదార్చటానికి వస్తున్నాడు గంజాయి మామ అంటూ నినాదాలు చేస్తూ జగన్ పర్యటనను దళిత సంఘాలు అడ్డుకున్నాయి. నల్ల బెల్లూన్లతో ఆందోళనకు దిగాయి.

శాంతి భద్రతలు కాపాడుతూ విధి నిర్వహణలో ఉన్న పోలీసుపై గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు దాడి చేశారు. దీంతో, ఆ యువకులకు బుద్ధి చెప్పేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. నడి రోడ్డుపై ఆ యువకులకు అరికాళ్ల కోటింగ్ ఇచ్చారు. భవిష్యత్తులో మరే గంజాయి బ్యాచ్ పోలీసులపై చేయి ఎత్తకుండా పనిష్మెంట్ ఇచ్చారు. పోలీసులను కొట్టిన ఆ యువకులకు తగిన శాస్తి జరిగిందని సమాజం మొత్తం స్పందించింది. అయితే ఆ యువకులు దళితులు కావడంతో రాజకీయంగా ఉపయోగించుకునేందుకు జగన్ రెడ్డి కుట్రలకు తెరలేపి పరామర్శ పేరుతో తెనాలి వెళ్లారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంపీ అని కూడా చూడకుండా రఘురామకృష్ణరాజు సహా అందర్నీ పోలీసులతో కొట్టించిన వ్యక్తి జగన్. ఇప్పుడు మాత్రం కానిస్టేబుల్ పై హత్యాయత్నం చేసిన ముగ్గురు రౌడీ షీటర్లను పోలీసులు కొడితే దాన్ని కూడా కుల, మతాలకు కలిపి రాజకీయం చేస్తున్నారని దళిత సంఘాలే తప్పుపడుతున్నాయి.

జగన్ పర్యటనను వ్యతిరేకిస్తూ దళిత, ప్రజాసంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. తెనాలి మార్కెట్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి ఆందోళన చేపట్టారు. వైసీపీ హయాంలో హత్యకు గురైన దళిత యువకుడు నూతక్కి కిరణ్ కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదని...ఇప్పుడు రౌడీషీటర్లకు మద్దతుగా నిలవడం దారుణమంటూ దళిత, ప్రజాసంఘాలు నినాదాలు చేశాయి. అలాగే ఐతానగర్ సెంటర్‌లో జగన్‌ను ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. జగన్ గో బ్యాక్ అంటూ ఆందోళనకారులు నినాదాలు చేశారు. ఎర్ర బడి వద్ద జగన్ కాన్వాయ్‌ను ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నేతలు అడ్డుకున్నారు. దళితులపై ఇప్పుడు ప్రేమ పుట్టుకొచ్చిందా అంటూ నిరసన వ్యక్తం చేశారు. హత్యలు చేసిన వారిని, రౌడీషీట్లు ఉన్నవారిని, పోలీసులను కొట్టిన వారిని జగన్మోహన్‌రెడ్డి ఎలా పరామర్శిస్తారని ఎమ్మార్పీఎస్ నేతలు నిలదీశారు. నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు. అయితే రోడ్డు మీదకు వస్తున్న దళిత సంఘాలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తెనాలిలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.

ఈ నిరసనల మధ్యే ఐతా నగర్ చేరుకున్న జగన్ నేరుగా రౌడీషీటర్ జాన్ విక్టర్ ఇంటికి చేరుకున్నారు. మిగిలిన ఇద్దరు రౌడీషీటర్ల కుటుంబాలను కూడా అక్కడికే పిలిపించుకుని పరామర్శించారు. అనంతరం ఆయన జాన్ విక్టర్ ఇంటి ముందటే మీడియాతో మాట్లాడారు. ఒక్కొక్కరిపై పదేసి కేసులు ఉండి..దోపిడీలు, దొంగతనాలు,దాడులు చేసిన ఆ ముగ్గురు రౌడీషీటర్లను అమాయక పిల్లలన్నట్లుగా జగన్ రెడ్డి మాట్లాడారు.

తన నీచ రాజకీయాన్ని సమర్థించుకునేందుకు నోటికొచ్చినట్లుగా మాట్లాడారు. కానిస్టేబుల్‌పై ఈ పిల్లలు దాడి చేయలేదట. కానిస్టేబుల్ యూనిఫామ్‌లో లేడట. కానిస్టేబుల్ అన్న విషయం కూడా వీరికి తెలియదట.. గొడవపడుతున్న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారట. అదే పిల్లలు చేసిన తప్పట. మహిళల మెడలో గొలుసులు తెంపుకుపోవడం మొదలు హత్యల వరకు రకరకాల నేరాలు చేసిన వారిని జగన్ 'పిల్లలు' అని సంభోదించడమే తప్పు. ఈ రౌడీషీటర్ల పరామర్శ వ్యవహారంతో మాజీ సీఎం హోదాకు ఉన్న గౌరవాన్ని కూడా జగన్ రెడ్డి దిగజార్చారు.



# వెన్నుపోట్లు, గొడ్డలివేట్లు జగన్‌కే చెల్లు

- ఇటు ప్రజలకు, అటు కుటుంబసభ్యులకు నమ్మకద్రోహం
- జగన్ తాతకాలంలోనే వెన్నుపోట్లకు నాంది
- హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- ఏ ముఖం పెట్టుకుని వెన్నుపోటు దినం పాటిస్తారు
- జగన్‌ను నిలదీసిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి




అమరావతి (చైతన్యరథం): వెన్నుపోట్లు, గొడ్డలివేట్లు జగన్‌కు మాత్రమే సాధ్యమైన తంత్రాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 2024, జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదల కాగా టీడీపీ, కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించిందన్నారు. దీనికి బుధవారంతో సంవత్సరం పూర్తవుతోంది. అదే రోజు వెన్నుపోటు దినంగా పాటిస్తామంటూ జగన్ రెడ్డి ఒక కొత్త డ్రామాకు తెరలేపారు. ఎవరు ఎవర్ని వెన్నుపోటు పొడిచారో చెప్పాలంటే చాలా ఉంది. వైఎస్ ఫ్యామిలీ వెన్నుపోట్లకు ఎప్పుడో పేటెంట్ రైట్ తీసుకొంది. గొడ్డలిపోట్లు జగన్ కే చెల్లు. ఇవన్నీ చూస్తుంటే దొంగే దొంగ దొంగ అని అరచినట్లుంది. రాజకీయ, వ్యక్తిగత జీవితం రెండింటిలోనూ అటు ప్రజలకు, ఇటు కుటుంబ సభ్యులకు వెన్నుపోటు పొడిచిన నీచచరిత్ర జగన్ సొంతమని శ్రీనివాసులు రెడ్డి దుయ్యబట్టారు.

## జగన్ తాత కాలం నుంచే..

వెన్నుపోట్లు జగన్ తాత, నాన్న కాలం నుండి ప్రారంభమయ్యాయి. జగన్ తాత రాజారెడ్డి.. వెంకట నరసయ్య అనే వ్యక్తి వద్ద మంగంపేట మైన్స్‌లో పనిచేసేవాడు. యజమానినే హత్య చేసి మంగంపేట మైన్స్‌ను రాజారెడ్డి లాక్కున్నది వెన్నుపోటు కాదా? ఇక వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో అంతపెద్ద స్థానం ఇస్తే అప్పటి ప్రధాని పీవీ నరసింహరావుపై చెప్పులు వేయించారు. ఇది వెన్నుపోటు కాదా? ఆస్తి కోసం తల్లి, చెల్లిని జగన్ రోడ్డుపాలు చేశారు. జగన్.. తన చెల్లెలి ఆస్తులు లాక్కొని ఆమెను నడిరోడ్డుపై వదిలేయడం వెన్నుపోటు కాదా? జగన్ చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేసినవారు యథేచ్ఛగా తిరుగుతుంటే వారిని రక్షించిన వ్యక్తి జగన్. ఈ విధంగా మరో చెల్లెల్ని వెన్నుపోటు పొడిచారు. సొంత కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా వ్యక్తిగతంగా వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్‌దేనని శ్రీనివాసులురెడ్డి ధ్వజమెత్తారు.

## ప్రజలకు నమ్మక ద్రోహం

ప్రజలు 5 సంవత్సరాలపాటు అధికారం ఇస్తే వారి జీవితాలతో ఆడుకున్న జగన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారు. హామీలిచ్చి అమలు చేయకపోవడం ప్రజల్ని వెన్నుపోటు పొడిచినట్లే కదా? అధికారంలోకి రాగానే మద్యనిషేధం విధిస్తానని చెప్పి.. ప్రభుత్వ ఆధ్వర్యంలో నాసిరకం మద్యం అమ్మి ప్రజల్ని అనారోగ్యంపాలు చేశారు. వారి మరణాలకు కారకులయ్యారు. ఇది వెన్నుపోటు కాదా? ప్రజల్ని అన్ని రకాలుగా వెన్నుపోట్లు పొడచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీనే. జగనే ఒక పెద్ద వెన్నుపోటుదారుడు. ప్రతి ఏడాది డిఎస్సీ నిర్వహిస్తానని జగన్ ప్రజలకు మాటిచ్చి 5 సంవత్సరాల్లో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. అన్నా క్యాంటిన్లను రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచారని శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు.

## ప్రజలు నిలదీయాలి

కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకుంటోంది. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 70శాతం హామీలు అమలుచేసింది. అలాంటి ప్రభుత్వంపై వెన్నుపోటు ముద్రవేస్తారా? హామీల అమలుకు చిత్తశద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని వెన్నుపోటు ప్రభుత్వంఅంటారా? కూటమి ప్రభుత్వం వచ్చాక 16 వేల పైచిలుకు డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి జూన్‌నెలాఖరులోగా భర్తీ చేయనుంది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 70శాతం హామీలు అమలు చేశాం. అధికారంలోకి రాకముందు రూ.3వేల పింఛన్‌ను రూ.4వేలు చేస్తామన్నాంచేశాం. ఇలా ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడంలేదు. కూటమి ప్రభుత్వ పాలనలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సంతోషంగా ఉన్నారు. ఒకటవ తేదీ ఉదయాన్నే ఇంటివద్దకే వృద్ధుల చేతుల్లో పెన్షన్ డబ్బులు చేరుతున్నాయి. దీపం పథకంకింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం.ఇప్పటికి కోటి సిలిండర్లు ఇచ్చాం.ఈ పథకం ఏడాదికి రూ.2,684కోట్లు ఖర్చు పెడుతున్నాం. గుంతలు పడిన రోడ్ల మరమ్మతులకు రూ.1200 కోట్లు ఖర్చు చేసి దాదాపు 20,000 కిలోమీటర్ల మేర గుంతలు లేని రోడ్లుగా అభివృద్ధి చేశాం. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే జీవోను రద్దు చేశాం. మత్స్యకారులకు వేట నిషేధ భృతిని రూ.20వేలకు పెంచి అందించాం. ఈ పథకం కింద రూ.260 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. అన్నా క్యాంటీన్లను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. కూటమి ప్రభుత్వంవచ్చాక 203అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం. ఉచిత ఇసుక పథకాన్ని కొనసాగిస్తున్నాం. ప్రజలకు అత్యంత స్వల్పమైన తక్కువరేట్లకు ఇసుక అందుతోంది. వైసీపీ హయాంలోని మద్యం,మట్టి, ఎర్రచందనం మాఫియాలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అరికట్టగలిగాం. వైసీపీ ప్రభుత్వం ప్రజల మీద మోపిన చెత్త పన్ను రద్దుచేశాం. గత ప్రభుత్వ హయాంలో లక్షల టన్నుల చెత్త పేరుకుపోతే నేడు ఆ చెత్తనంతా కూడా మళ్ళీ రీసైక్లింగ్ చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ప్రభుత్వం ఇది.వైసీపీ తలపెట్టిన ఈ వెన్నుపోటు కార్యక్రమాన్ని ప్రజలు తిరస్కరించాలి. హామీలన్నీ నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెన్నుపోటు దినం జరపడమేమిటని ప్రశ్నించాలి. ప్రజలు సహకరించకూడదు. వెన్నుపోటుదారులకు గట్టిగా బుద్ధిచెప్పాలనిశీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు.

# నాట్స్ నూతన అధ్యక్షుడిగా శ్రీహరి





- న్యూజెర్సీలో బాధ్యతల స్వీకరణ
- జూలై 4,5,6 తేదీల్లో నాట్స్ సంబరాలు
- ముఖ్యఅతిథులుగా బాలయ్య, వెంకటేష్
- విజయవంతం చేయాలని పిలుపు

అమెరికా: యూఎస్‌ఏలో అతి పెద్ద తెలుగు సంఘంగా గుర్తింపు తెచ్చుకున్న నాట్స్(నార్త్ అమెరికా తెలుగు సంఘం) నూతన అధ్యక్షుడిగా శ్రీహరి మందడి బాధ్యతలు స్వీకరించారు. న్యూజెర్సీలో వందలాదిమంది సమక్షంలో ఆయనతో బోర్డు చైర్మన్ ప్రశాం త్ పిన్నమనేని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శ్రీహరి మందడి మాట్లాడుతూ ఈ స్థాయికి ఎదగటానికి సహకరించిన మిత్రులు, శ్రేయోభిలాషులు, నాట్స్ కార్యవర్గసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నాట్స్ సంస్థ తెలుగు రాష్ట్రాలు, ఇటు అమె రికాలో వివిధ సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. జూలై 4,5,6 తేదీలలో ఫ్లోరిడా రాష్ట్రంలోని టాంపా నగరంలో జరిగే 8వ నాట్స్ కాన్ఫరెన్స్ సంబరా లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంబరాలకు నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్, అల్లు అర్జున్, థమన్, దేవిశ్రీ ప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపా రు. నాట్స్ సంబరాల నిర్వహణ కోసం నిధుల సేకరణకు భారీ స్పందన వచ్చిందని తెలిపారు. సుమారు నాలుగు లక్షల డాలర్లకు హామీ లభించిందని చెప్పారు. ప్రశాంత్ పిన్నమనేని మాట్లాడుతూ శ్రీహరి స్వశక్తితో గ్రామీణ వ్యవసాయ రైతు కుటుంబం నుంచి అంచలంచలుగా ఎదిగి ఈ స్థాయికి చేరారని ప్రశంసించారు. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మోహనకృష్ణ మన్నవ మాట్లాడుతూ శ్రీహరికి ఏ బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో పూర్తిచేస్తారని, సంస్థలో కష్టపడే ప్రతిఒక్కరికీ ఇలాంటి అవకాశాలు వస్తాయన్నారు. అనంతరం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా తెలుగు అమ్మా యిల పోటీలు నిర్వహించారు. తెలుగు మాట, ఆట, పాట, సంస్కృతి వివిధ అంశాలపై పోటీలు జరిగాయి. విజేతలుగా నిలిచిన సమీక సుబ్బారావు, నిహారిక భవిరిశెట్టి, వాహిని కాళిదాసులకు బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, విందు భోజనాలు నిర్వహించారు.

# సౌదీ రాజధాని రియాద్‌లో మినీ మహానాడు





- ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో కార్యక్రమం
- సౌదీ చరిత్రలోనే తొలిసారిగా నిర్వహణ
- పండుగ వాతావరణంలో వేడుకలు

సౌదీఅరేబియా: అరబ్ దేశాలలో కీలకమైన సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో నగరంలో ప్రప్రథమంగా తెలుగుదేశం మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు. నాయకులు షేక్ జానీ బాషా, చెన్నుపాటి రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కార్యక్రమం జరిగింది. మహిళలు, ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రియాద్ నగరంలో ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఏ పార్టీ కూడా ఏ రకమైన కార్యక్ర మం నిర్వహించలేదు.

ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు తెలుగుదేశం యువ నాయకులు నిర్వ హించిన మినీ మహానాడుకు అటు చిత్తూరు జిల్లా నుంచి ఇటు శ్రీకాకుళం జిల్లా చెందిన ప్రవాసీయులు పాల్గొని ఒక పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచంలోని నలుమూలల ఉన్న తెలుగువారికి చేరువ కావ డానికి అధినాయకులు చంద్రబాబు, లోకేష్ చేస్తున్న ప్రయత్నాలను సభికులకు వివరించారు.

తిరుమల వేంకటేశ్వర స్వామిని ప్రవాసీయులు దర్శించుకోవడానికి ఏపీ ఎన్ఆర్టీ సంస్థ దర్శన విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు స్లాట్‌ల సంఖ్య పెంచిందని హర్షధ్వా నాల మధ్య వెల్లడించారు. ఏపీ ఎన్ఆర్టీ సంస్థ అధ్వర్యంలో ప్రవాసీయుల సంక్షేమానికి సంస్థ చైర్మన్ వేమూరి రవి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

## గల్ఫ్‌లో పార్టీ విస్తరణకు చర్యలు

దేశంలోని వివిధ ఎడారి ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీని విస్తరించనున్నట్లు తెలుగు దేశం ఎన్ఆ ర్ఐ సౌదీ అరేబియా శాఖ అధ్యక్షుడు ఖలీద్ సైఫుల్లా పేర్కొన్నారు. రూ.100 కోట్లతో గల్ఫ్ ప్రవాసీయుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ చర్యలు చేపట్టాలని, గ్రూప్ ఇన్సూరెన్స్‌తో భీమా పథకాన్ని కూడా ప్రవేశపెట్టాలని రియాద్ తెలుగుదేశం నాయకులు, మినీ మహానాడు నిర్వాహకులు జానీ బాషా, రాజశేఖర్ కోరారు. రియాద్, ఇతర గల్ఫ్ నగరాల నుంచి విజయవాడ, విశాఖపట్టణం నగరాలకు నేరుగా అంతర్జా తీయ విమాన సర్వీసులు ప్రారంభించాలని కోరారు. గల్ఫ్ దేశాలకు వచ్చే వారిలో వృత్తి నైపుణ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విజయవాడలో కనుకదుర్గ గుడి, తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరుడు ధార్మిక ఆరాధనపరంగా ఎంత ముఖ్యమో రాజకీయంగా తెలుగుదేశం పార్టీ కూడా తెలుగువారికి అంతే పవిత్రమైందని రాజశేఖర్ వ్యాఖ్యానించారు.

## మహిళలకు ప్రత్యేక సహాయ కేంద్రం ప్రారంభించాలి

సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాలలో భారతీయ మహి ళలకు సహాయం చేసే కేంద్రాలలో తెలుగు భాష తెలిసిన కోఆర్డినేటర్లను నియమించాలని పార్టీ నాయకురాలు గడ్డం శిల్ప కోరారు. ఇక్కడి నుంచి ప్రత్యేక పరిస్థితులలో జైళ్లు, డిపోర్టేషన్ సెంటర్ల ద్వారా తిరిగి వెళ్లే విధివంచిత తెలుగు మహిళలకు హైదరాబాద్ విమానశ్రాయంలో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ప్రారంభించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఐదేళ్ల జగన్ ఆరాచక పాలనను మరో నాయకుడు వి. సారథినాయుడు తీవ్రంగా దుయ్యబట్టారు. తెలుగుదేశం విజన్ వల్ల జరిగిన ప్రయోజ నాలను సత్తిబాబు వివరించారు.

మహిళ నాయకురాలు చేతన తన తెలుగుదేశం పార్టీ ప్రజా సేవ విధానాన్ని, మహానాడు ప్రత్యేకతను వివరించారు. తెలుగుగడ్డపై ప్రప్రథ మంగా ప్రవాసీయులను రాజకీయాలలో తీసుకువచ్చి ప్రొత్సహించిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కీర్తించారు.



# డెలావేర్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## పాల్గొన్న ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు





అమెరికా: ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు, 'మినీ మహానాడు 2025' కార్యక్రమాలు అమెరికాలోని డెలావేర్ విల్మింగ్టన్ నగరంలో అంగరంగ వైభవంగా ముగిశాయి. గత మే 31న మొదలైన వేడుకలు ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ, డెలావేర్ నేతలు నగర అధ్యక్షుడు సత్య పొన్నగంటి, ఉపాధ్యక్షుడు శ్రీధర్, నాయకులు శ్రీకాంత్ గూదూరు, సూరజ్ కర్రా, సందీప్ వెంపరాల అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆ తర్వాత అన్న ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించి వేడుకలను ప్రారంభించారు.

అతిథులుగా ఫిలడెల్ఫి యా నాయకులు రాధాకృష్ణ మూల్పూరి, హేమంత్ ఎర్నేని, మురళితో పాటు కిషోర్ కూకలకుంట్ల, శ్రీనివాస్ చెన్నారెడ్డి, మధు, హరిబాబు, విభీష్, మహిళాభిమానులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనియాడారు. అలాగే ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసం విశేష కృషిచేస్తున్న చంద్రబాబు, యువనేత లోకేష్‌ను అభినందించారు. అదేవిధంగా బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. డెల్‌వేర్ మహానాడు 2025 'మహా' విజయానికి కారకులైన వారందరితో వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# జగన్‌వన్నీ అబద్ధాలు, అవాస్తవాలే

- ఆర్థిక పరిపాలనపై మాట్లాడే అర్హత లేదు
- జీఎస్‌డీపీపై తప్పుదారి పట్టించేలా వరుస ట్వీట్లు
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలయపాలెం విజయ్ కుమార్ విమర్శ



అమరావతి, (చైతన్యరథం): ఆర్థిక పరిపాలన గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని, ఆయనకు ఆర్థిక నిర్వహణపై ఏమి తెలుస్తుందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలయపాలెం విజయ్ కుమార్ విమర్శించారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ వరుసగా నాలుగైదు ట్వీట్లు చేశారని, వాటిలో ఒక్కటి కూడా వాస్తవం కాదని తేల్చారు. వైఎస్సార్సీపీ తమ ఐదేళ్ల పాలనలో ఆర్థిక రంగాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామని భ్రమలో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం పది నెలల్లో అప్పులు చేస్తోందన్న ఆరోపణల్లో అసలు ఆధారాలేమీ లేవన్నారు. జగన్ ఆ వ్యాఖ్యలు చేయడంలో ఆయనలోని ఫ్రస్ట్రేషన్ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. "అద్దాల మేడలో ఉన్నవాళ్లు రాళ్లు వేయకూడదు," అని విజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో భారీ స్థాయిలో ఆర్థిక అవినీతి జరిగిందన్నారు. ఆయన నడిపిన ఆర్థిక పరిపాలన ప్రపంచంలో ఎక్కడా చూడని రీతిలో అస్తవ్యస్తంగా ఉందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైసీపీ మాదిరిగా పారిపోయే రకం కాదన్నారు. ఒక్కో ట్వీట్‌కు నిజమైన సమాధానం ఇస్తామని పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఆర్థిక పరిపాలనను సమర్థవంతంగా నడుపుతోందని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ట్వీట్లు చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. వైఎస్సార్సీపీలో తిమ్మిని బమ్మిని చేసే ఆర్థిక వేత్తలు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం 4 లక్షల కోట్ల రూపాయలకు మించి అప్పులు చేశారని, అవి ఉత్పాదక వ్యయాలకు కాకుండా, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించారని విమర్శించారు. రెండు నెలల్లోనే 22 వేల కోట్లు అప్పు చేసినవారు ఇప్పుడు ఆర్థిక ప్రమాణాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. జీఎస్‌డీపీపై వైఎస్సార్సీపీ ట్వీట్లు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయన్నారు. కోవిడ్ సమయంలో వచ్చిన ఆర్థిక ఒత్తిళ్లను అవాస్తవంగా విపరీతంగా చూపించారని మండిపడ్డారు. పోతూపోతూ అప్పుల బరువు తమ నెత్తిన పెట్టారన్నారు. ఇప్పటికీ వాటిని తీర్చాల్సిన పరిస్థితి ఉందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని, నిజాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడం తమ బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో జీఎస్‌డీపీకి సగటు లోటు నిష్పత్తి 4.08 శాతం ఉండగా, టీడీపీ కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలో 5.12 శాతానికి పెరిగిందన్న వాదన పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో, కోవిడ్-19 మహమ్మారి వల్ల ఏర్పడిన ఆర్థిక ఆటంకాల కారణంగా ఎక్కువ రుణాలు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పడం క్షమించరాని తప్పిదమన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ఆదాయ లోటు నిష్పత్తి సగటు 2.65% కాగా, టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలో 3.61 శాతానికి పెరిగిందని చెప్పడం అంతకన్నా తప్పన్నారు. వైసీపీ అబద్ధాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం తొలి సంవత్సరంలో ఆదాయ వ్యయాలు పెరిగాయన్నారు. కానీ రుణాలపై ఆధారపడటం వల్ల ఎలాంటి పెరుగుదల రాలేదని అన్నారు. రెండు నెలల్లో 22 వేల కోట్లు అప్పులు చేసింది వైసీపీ ప్రభుత్వం కాదా అనేదానికి వాళ్ళే సమాధానం చెప్పాలని ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలయపాలెం విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌కు జగన్‌ను గౌరవాధ్యక్షుడిగా నియమించాలి

- ప్రజాసేవకు పనికిరాడు
- ఇక రాజకీయ భవిష్యత్ లేదు
- ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ఎద్దేవా



అమరావతి, (చైతన్యరథం): గంజాయి వ్యాపారులు, డ్రగ్ డీలర్లు, బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తే బాగుంటుందేమోనని ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ఎద్దేవా చేశారు. గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లుగా జగన్ మాటలు ఉన్నాయని విమర్శించారు. గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టిన జగన్ ఇప్పుడు కులాల మధ్య చిచ్చు పెడుతున్నాడని ధ్వజమెత్తారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలంటే జగన్‌కి కోపం రోజురోజుకూ పెరిగిపోతోందన్నారు. ప్రజల పట్ల జగన్మోహన్‌రెడ్డికి విపరీతమైన అసహనం కలుగుతోందన్నారు. ఐదేళ్ళ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి రౌడీ షీటర్లు, చైన్ స్నాచర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి వ్యాపారులకు మద్దతు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. సభ్య సమాజం ఏమనుకుంటుందనే కనీస ఇంగితం కూడా జగన్‌కు లేదన్నారు. సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడని నిలదీశారు.జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. ప్రజా సేవకు పనికిరాడన్నారు. గంజాయి, డ్రగ్స్ వ్యాపారులు, బ్లేడ్ బ్యాచ్‌లకు గౌరవ అధ్యక్షుడిగా జగన్‌ను నియమిస్తే సరిపోతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందన్నారు. దొంగలు ఊళ్లకు ఊళ్ళు పంచుకున్నట్లు జగన్ సహచరులు, అనుచరులు, బంధువులు, మిత్రులు రాష్ట్రాన్ని దోచేశారన్నారు. కొందరు జైళ్లకు వెళ్తున్నారని, ఈ నేరాలకు సంబంధించిన ఆధారాలు అన్ని తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని అన్నారు. తన పాలనలో జరిగిన నేరాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నాడన్నారు. పోలీసులపై హత్యాయత్నం చేస్తే వారిని సమర్థించడంఅతని నీచరాజకీయానికి నిదర్శనమన్నారు. తెనాలిలో పోలీసుల వల్ల పెద్ద నేరం జరిగినట్లు మాట్లాడి, రౌడీలను పొగడడం జగన్ కుసంస్కారాన్ని చూపిస్తోందన్నారు. గంజాయి విక్రయం, ఆడపిల్లల వేధింపులు నేరాలు కాదన్నట్లు ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.

వైసీపీ ఘాతుకాల పరంపరలో చీరాలలో కిరణ్‌కుమార్ అనే వ్యక్తిని మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపారన్నారు. డాక్టర్ సుధాకర్‌ను మాస్క్ అడిగినందుకు నడిరోడ్డుపై దాడి చేసి చంపారు. గురజాలకు చెందిన దోమతోటి విక్రమ్‌ను హైదరాబాద్ నుంచి పిలిపించి వైసీపీ గూండాలు హత్య చేశారన్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుని పోలీసులు కిరాతకంగా వేధించారన్నారు ఇసుక దందా గురించి ప్రశ్నించిన వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం చేసి అవమానించారన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేశాడన్నారు.

ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడం, ఆడపిల్లల రక్షణ, గంజాయి నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జగన్ ఈ ప్రయత్నాలను అడ్డుకుంటున్నాడన్నారు. గతంలో మతాల మధ్య, ఇప్పుడు కులాల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొడుతున్నాడని విరుచుకుపడ్డారు. విజయసాయి రెడ్డి వంటి పాత ముద్దాయిలు పక్కకు వెళ్లిపోవడంతో జగన్ తన ముఠాలో కొత్త వారిని చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. అందుకే కుట్రలు, కుయుక్తులతో ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆనంద్ బాబు ఆరోపించారు.

## మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు పరిహారం

- రూ. 92 లక్షలు విడుదల చేసిన ప్రభుత్వం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మరణించిన 23 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఏపీ అడ్వకేట్స్ సంక్షేమ నిధికి ప్రభుత్వం రూ.92 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మరణించిన ఒక్కొక్క న్యాయవాది కుటుంబానికి రూ. 4 లక్షలు చొప్పున వారి నామినీలకు అందజేస్తామని తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణలో మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు సంబంధించిన నామినీలకు పరిహారం మొత్తాన్ని పంపిణీ చేస్తామన్నారు.

# రూ.4లక్షలు మోసం చేసిన వైసీపీ సర్పంచ్

భూకబ్జాలు, అక్రమాలు, దౌర్జన్యాలపై ప్రజల వినతుల వెల్లువ - అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్, కార్మిక సంక్షేమబోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్




అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యల పరిష్కారం కోసం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి ప్రజలు తరలివచ్చారు. మంగళవారం జరిగిన ప్రజా వినతుల స్వీకార కార్యక్రమంలో అర్జీదారుల నుండి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ వినతులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేశారు.

నెల్లూరు నగరానికి చెందిన జి. సంధ్య, ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో తన గోడును వెళ్లగక్కారు. చినతోపు గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ లేబూరు మల్లిఖార్జున తన అవసరాల నిమిత్తం రూ.4 లక్షలు అప్పుగా తీసుకున్నారని, ఆ డబ్బును తిరిగి అడిగినందుకు అర్ధరాత్రి సమయంలో తన ఇద్దరు కొడుకులతో కలిసి తమ ఇంటికి వచ్చి దాడి చేశారని ఆమె ఆరోపించారు. ఈ మేరకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్‌లకు ఆమె అర్జీ ఇచ్చారు. తనకు న్యాయం చేయడంతోపాటు, మల్లిఖార్జున వద్ద నుండి రావాల్సిన డబ్బు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి జిల్లా, ఎస్ రాయవరం మండలం, పిట్టపాలెం గ్రామానికి చెందిన పోలరౌతు రామునాయుడు అర్జీ ఇస్తూ.. గ్రామంలోని కొంతమంది రోడ్డును అక్రమంగా ఆక్రమించారని, ఆ విషయాన్ని ప్రశ్నించినందుకు తన కొడుకును, అల్లుడిని బెదిరిస్తున్నారని, తమపై తప్పుడు కేసులు పెట్టి దాడులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం మండలం, గురిజేపల్లి గ్రామానికి చెందిన లింగాల జయలక్ష్మి అర్జీ ఇస్తూ.. తాను తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయిన కారణంగా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించుకున్న ఇంటికి సంబంధించిన బిల్లులను ఆపేసి తీవ్రమైన ఇబ్బందికి గురిచేశారని, ఈ ప్రభుత్వంలో తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండలం, లోకమాతపురం గ్రామానికి చెందిన కె. మైలమ్మ విజ్ఞప్తి చేస్తూ.. 1978లో ఉన్న భూమికి సంబంధించిన పట్టా ఇంటి నిర్మాణ సమయంలో కనిపించకుండా





అయిందని ఆ భూమికి పట్టా మంజూరు చేయాలని నేతల్ని కోరారు.

కాకినాడ రూరల్ మండలం, చొల్లంగిపేటకు చెందిన అయిల నరసింహామూర్తి విజ్ఞప్తి చేస్తూ.. తన మామగారు కానుకగా ఇచ్చిన భూమిని మైదు హరిబాబు అక్రమంగా ఆక్రమించారని, ఆ భూమి తనకు తిరిగి దక్కేలా అధికారులు, నేతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, బేతవోలు గ్రామానికి చెందిన గుర్రాల సుబ్బారావు విజ్ఞప్తి చేస్తూ..తన కుమార్తెకి, అల్లుడితో విడాకులై 5 సంవత్సరాలు అయినప్పటికీ, కోర్టు ఆదేశించిన నిర్వహణ ఖర్చులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని చెప్పారు. తన కుమార్తెకి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కర్నూలు జిల్లా, నందవరం మండలం, మెట్టసోమాపురం గ్రామానికి చెందిన ఈ. ఉరుకుందు గౌడ్ విజ్ఞప్తి చేస్తూ తన పేరిట ఉన్న 4 సెంట్ల భూమిని అధికారులు ఆన్‌లైన్ రికార్డుల నుంచి తొలగించారని, తిరిగి తన పేరుతో నమోదు చేయించాలంటూ కోరారు.

# రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ కార్డులు

- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం
- తెల్లకార్డును డీ లింక్ చేస్తే రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను అరికట్టవచ్చు
- శాసనసభ పిటిషన్ల కమిటీ చైర్మన్, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణరాజు



అమరావతి (చైతన్యరథం): తెల్ల రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కార్డులను జారీచేస్తే రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను పూర్తి స్థాయిలో అరికట్టే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘు రామకృష్ణరాజు తెలిపారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ కమిటీ త్వరలోనే ప్రతిపాదలను పంపనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలోని తమ ఛాంబరులో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజుతో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు మినహా తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఏడాదికి రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమాని ప్రభుత్వం కల్పిస్తున్న నేపథ్యంలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కార్డులను పొందేందుకు ప్రజలకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారన్నారు. ఇందుకోసం తెల్ల రేషన్ కార్డు అవసరం లేకపోయినా పొందుతున్నారన్నారు. ప్రతి ప్రభుత్వ పథకానికి తెల్ల రేషన్ కార్డే ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల అవసరం లేనివారు కూడా ఈ కార్డును తీసుకోవడం వల్ల రేషన్ బియ్యం దుర్వినియోగం అవ్వడమే కాకుండా భారీ ఎత్తున రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు దారితీస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే విషయాన్ని ఆయా శాఖల ఉన్నతాధికారులు కూడా ఒప్పుకుంటూ హెల్త్ కార్డు జారీ విషయంలో తెల్ల రేషన్ కార్డును డీలింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయనే అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.70 కోట్ల కుటుంబాలు ఉన్నాయని, వాటిలో దాదాపు 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు ఉన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీకై దాదాపు రూ.5,100 కోట్లను వెచ్చిస్తున్నదని, దీనిలో దాదాపు రూ.2 వేల కోట్ల వరకూ ఆదాచేసే అవకాశం ఉంటుందన్నారు. ఆ డబ్బులను విద్య, వైద్యంపై ఖర్చుపెట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కార్డులకే కాకుండా ఎన్టీఆర్ భరోసా ఫించన్లు, ఇతర ప్రభుత్వ పథకాల మంజూరీ విషయంలో రేషన్ కార్డులను డీ లింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

**నెలకు రెండుసార్లు సమావేశాలు**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశాన్ని నెలకు రెండుసార్లు నిర్వహిస్తామని, శాంతి భద్రతల సమస్యలతో పాటు ప్రజలకు, సమాజానికి మేలు చేసే సామూహిక సమస్యలను పరిష్కరించే అంశంపై ఈ కమిటీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఆయన తెలిపారు. ఆయా సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను స్థానిక శాసన సభ్యుల ద్వారా శాసనసభ పిటిషన్ల కమిటీకి అందజేస్తే వాటి పరిష్కానికి తగు చర్యలు తీసుకుంటామని రఘురామకృష్ణ రాజు తెలిపారు.

అంతకు ముందుకు శాసన సభా ప్రాంగణంలో రఘురామకృష్ణరాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పి విష్ణుకుమార్ రాజు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యూటీ సెక్రటరీ కె.రాజకుమార్, అసిస్టెంట్ సెక్రటరీ ఆర్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారవేత్తలుగా కుల వృత్తిదారులు

- ఆదరణ-3 కింద అధునాత పరికరాల అందజేత
- కుట్టు శిక్షణతో మహిళలకు ఆర్థిక భరోసా
- శిక్షణా కేంద్రాలను తరుచూ సందర్శించండి
- ఈడీలతో సమీక్షలో మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): కుల వృత్తిదారులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా మూడో విడత ఆదరణ పథకం కింద అధునాతన పరికరాలు అందివ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళి సంక్షేమ శాఖల మంత్రి ఎస్.సవిత వెల్ల డించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో వివిధ జిల్లాలకు ఈడీ లతో మంత్రి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందు గా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు అందిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ గురించి జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత టైలరింగ్ శిక్షణతో కుట్టు మిషన్లు అందజేస్తోందన్నారు. కుట్టు శిక్షణకు హాజరవుతున్న మహిళలందరూ ఈ పథకంపై సంతృప్తి వ్యక్తం చేస్తుండడంపై మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. కుట్టు శిక్షణా కేంద్రాలను తరుచూ సందర్శించాలని ఈడీలకు మంత్రి సవిత ఆదేశించారు. లబ్ధిదా రుల హాజరు వంద శాతం ఉండేలా చూడాలని, పకడ్బందీగా ఎఫ్ఆర్‌సి చేయించాలని స్పష్టంచేశారు. మహిళలకు అత్యుత్తమ శిక్షణ అందివ్వ డంతో పాటు వారు తయారు చేసే వస్త్రాలకు మార్కెట్ సదుపాయం కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు.

**అధునాతన 'ఆదరణ' పరికరాలు**

మూడో విడత ఆదరణ పథకం కింద కుల వృత్తిదారులకు సంప్రదాయ పరికరాలకు బదులు అధునాతన పరికరాలు అందివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి సవిత తెలిపారు. కుల వృత్తిదారులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ఆదరణ-3 అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రాంతాల వారీగా లబ్ధిదారులు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారో వివరాలు సేకరించాలన్నారు. ఆ వివరాలను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. కుల వృత్తిదారులకు ప్రయోజనకరంగా ఆదరణ-3 అమలు చేయబోతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఉమ్మడి జిల్లాల ఈడీలు, బీసీ కార్పొరేషన్ అధికారులు హాజరయ్యారు.

## మచిలీపట్నంలో ఘనంగా 2కే రన్



మచిలీపట్నం (చైతన్యరథం): కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో ఈ నెల 5వ తేదీ నుంచి 4 రోజుల పాటు నిర్వహించనున్న మసులా బీచ్ ఫెస్టివల్-2025లో భాగంగా మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో కోనేరు సెంటర్ నుంచి బస్టాండ్ వరకూ మంగళవారం 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, సినీ హీరోలు నారా రోహిత్, మంచు మనోజ్, భైరవం మూవీ డైరెక్టర్ విజయ్ కనకమేడలతో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ చేతుల మీదుగా క్రీడాజ్యోతిని వెలిగించి 2కె రన్ లో పాల్గొన్నారు. అనంతరం మంగినపూడి బీచ్ లో జరుగుతున్న ఫెస్టివల్ ఏర్పాట్లను శాప్ ఛైర్మన్‌తో కలిసి భైరవం మూవీ టీమ్ సభ్యులు సందర్శించారు.

## పునరుత్పాదక విద్యుత్ రంగంలో కలిసి పనిచేస్తాం

- ఇంధన మంత్రి గొట్టిపాటితో భేటీలో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ ప్రతినిధులు
- పునరుత్పాదక విద్యుత్ రంగంలో నైపుణ్యాభివృద్ధిపై చర్చ
- ఉమ్మడి కార్యచరణతో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హామీ



అమరావతి (చైతన్యరథం): ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సిలైజకి, డిప్యూటీ జనరల్ డేవిడ్ ఈగిల్స్‌టన్‌లు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా తాడేపల్లి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన భేటీలో పలు అంశాలపై చర్చించారు. సోలార్‌తో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి ఉన్న అవకాశాలపై ఈ భేటీలో చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి చాలా ప్రాధాన్యం ఇస్తోందని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ ప్రతినిధులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. దీనితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీలో ఉన్న అపార అవకాశాలను పైన చర్చించారు.

మంత్రి గొట్టిపాటితో భేటీపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సిలైజకి.. పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఉన్న అవకాశాలను మంత్రి గొట్టిపాటికి ఆస్ట్రేలియన్ ప్రతినిధులు వివరించారు. అదే విధంగా మహిళలకు, గిరిజన ప్రాంత యువతకు ఉమ్మడి కార్యాచరణతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తాము పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వీటితో పాటు గిరిజన ప్రాంత విశ్వ విద్యాలయాలకు ఆర్థిక సహాయం చేస్తామని పేర్కొన్నారు.

## సిక్కిం వరదలనుండి క్షేమంగా తహసీల్దార్ కుటుంబం తరలింపు



న్యూఢిల్లీ (చైతన్యరథం): సిక్కిం వరదల్లో చిక్కుకున్న విజయనగరం తహసీల్దార్ కుర్మనాథరావు కుటుంబం.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం చొరవతో క్షేమంగా బయటపడింది. సిక్కిం యాత్రకు వెళ్లిన తహసీల్దార్ కుటుంబం ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆ రాష్ట్రంలోని లాచుంగ్‌లో చిక్కుకుపోయింది. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆదేశాలతో ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు.. సిక్కిం అధికారులతో సమన్వయం చేసుకుని తహసీల్దార్ కుటుంబాన్ని సురక్షితంగా తరలించింది. సైన్యం, స్థానిక పోలీసుల సహాయంతో తహసీల్దార్ కుటుంబం క్షేమంగా సిక్కిం రాజధాని గ్యాంగ్‌టాక్‌కి చేరుకుంది. జూన్ 6న గ్యాంగ్‌టక్ నుంచి తహసీల్దార్ కుటుంబం తిరిగి విజయనగరం చేరుకోనుంది. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ భవన్ అధికారులు, జిల్లా కలెక్టర్, సిక్కిం అధికారులకు తహసీల్దార్ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

# ఏపీ మద్యం పాలసీ అమలు అద్భుతం

- రూ.99కే క్వార్టర్ అమ్మకాలు అభినందనీయం
- మద్యం ప్రమాణాల పరీక్షలకు లేబొరేటరీలు భేష్
- ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో అక్రమాలకు చెక్
- మంత్రి కొల్లు రవీంద్రతో సమావేశంలో ఒడిశా ఎక్సైజ్ అధికారుల ప్రశంసలు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న మద్యం పాలసీ, విధానాలను ఒడిశా ఎక్సైజ్ అధికారులు ప్రశంసించారు. ఒడిశా ఎక్సైజ్ కమిషనర్, సెక్రటరీ బృందం సచివాలయంలో మంగళవారం రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న మద్యం విధానాల గురించి కూలంకషంగా చర్చించారు. రూ.99 కే 180 ఎంఎల్ మద్యం అమ్మకాలతో నాటుసారా లాంటి అశాస్త్రీయ మద్యం అమ్మకాలను నిర్మూలించే అవకాశం ఉంటుందని, ఈ విషయంలో ఏపీ తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు. అదే సమయంలో మద్యం నాణ్యత పరీక్షించడం కోసం లేబొరేటరీలు ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. త్వరలోనే ఏపీలోని ఎక్సైజ్ లేబొరేటరీలను పరిశీలించి తమ రాష్ట్రంలో కూడా ఏర్పాటుకు ప్రయత్నిస్తామని తెలిపారు. మద్యం డిపోల నిర్వహణ, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం అత్యుత్తమంగా ఉందన్నారు. మద్యం తయారీ నుండి అమ్మకం వరకు ట్రాక్ అండ్ ట్రేస్ విధానం అమలు చేయడం ద్వారా అక్రమాలకు చెక్ పెట్టడానికి వీలవుతుందన్నారు. త్వరలోనే ఏపీలో అమలు చేస్తున్న మద్యం విధానాలను అధ్యయనం చేసి ఒడిశాలో కూడా అమలు చేస్తామన్నారు. మద్యం షాపుల కేటాయింపు, కల్లు గీత వృత్తిపై ఆధారపడిన వారి సంక్షేమానికి ప్రత్యేకంగా షాపుల కేటాయింపును అభినందించారు. అనంతరం సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనాతో సమావేశమై, ఎక్సైజ్ శాఖలో అమలు చేస్తున్న నూతన విధానాలు, వినూత్న చర్యల గురించి చర్చించారు. ఎక్సైజ్ పరిపాలనా విధానాలపై అధ్యయనం చేసి తమ రాష్ట్రంలో అమలు చేసేందుకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. త్వరలో జరగనున్న రథయాత్రలో పాల్గొనవలసినదిగా ఒడిశా ఎక్సైజ్ కమిషనర్ విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. సరిహద్దుల గుండా జరుగుతున్న మద్యం అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేయాలని, అవసరమైన మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, మద్యం అక్రమ రవాణాను సమూలంగా నిర్మూలించాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పాల్గొన్నారు.

## గంజాయి బ్యాచ్‌కు జగన్ పరామర్శ సిగ్గుచేటు

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): గంజాయి అమ్మే రౌడీ ముకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ధ్వజమెత్తారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రౌడీషీటర్లను, నేరస్థులను పరామర్శించేందుకు జగన్ వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. సంఘవిద్రోహ శక్తులను జగన్ ప్రోత్సహిస్తున్నారన్నారు.

జగన్ పాలనలో ఎంతో మంది దళితులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగితే, బాధిత కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. పోలీసులపై క్రిమినల్స్ దాడి చేస్తే చర్యలు తీసుకోవటంలో తప్పేంటి అన్నారు.

రౌడీమూకలకు వత్తాసు పలుకుతూ ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు జగన్ తెనాలి వెళ్లారా అని నిలదీశారు. తెనాలిలో రౌడీ మూకల ఆగడాలను ప్రశ్నించిన కానిస్టేబుల్‌పై దాడి చేయలేదా, ఆ కానిస్టేబుల్ భార్య కూడా దళితురాలే కదా ఆమెను ఎందుకు జగన్ పరామర్శించలేదని ప్రశ్నించారు. రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం, ఉనికిని చాటు కోవడం కోసమే జగన్ రౌడీమూకలకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. రౌడీలకు, గుండాలకు జగన్ ఈవిధంగా మద్దతు ఇవ్వడం అంటే సమాజంలో రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని ప్రోత్సహించినట్లే అని పాతర్ల రమేష్ దుయ్యబట్టారు.

## మైనారిటీల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

**కేంద్ర పథకాల సమర్థ వినియోగానికి కార్యాచరణ - అధికారులతో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని మైనారిటీల ఆర్థిక స్వావలంబన, సామాజిక స్థితిగతులను మెరుగుపరచడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైనారిటీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవ డానికి కార్యాచరణ బద్ధంగా ప్రణాళిక అమలు చేస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో శాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కేంద్ర పథకాలపై మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. ప్రధానమంత్రి విరాసత్ క సంవర్ధన్ (పీఎం వికాస్), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం(పీఎంజేవీకే), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ(ఎన్ఎండిఎఫ్‌సి) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, అందుకు తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ షిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్, వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, మైనారిటీ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ సుధాకర్ రావు తదితరులతో కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న పథకాలపై, పురోగతికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి ఫరూక్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు, పీఎం వికాస్, పీఎంజేవీకే, ఎన్ఎండిఎఫ్‌సి పథకాల ద్వారా మైనారిటీలలో ఆర్థిక స్వావలంబన సాధించడానికి, వృత్తి నైపుణ్య అభివృద్ధితో ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం, విద్యను మరింత అందుబాటులోకి తెచ్చి మైనారిటీల చెంతకు చేర్చడం ద్వారా సామాజిక స్థితిగతులను మెరుగుపరి చేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. మైనారిటీ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న విభాగాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మైనారిటీ సంక్షేమ పథకాల అమలు కోసం, కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ఆయా విభాగాలు కలిసి పనిచేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. మైనార్టీల ఆర్థిక ఉన్నతి కోసం, స్వయం ఉపాధి కల్పన కోసం, నైపుణ్య అభివృద్ధి శిక్షణతో పాటు, సరళీకృతమైన విధానాలతో బ్యాంకుల ద్వారా రుణాలను అందించడం, రాయితీకి సంబంధించిన అంశాలపై అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# మూడు రోజుల్లో 42.14 శాతం మందికి రేషన్ సరఫరా

- వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ అందజేత
- విజయవాడలో రేషన్ షాపులను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల
- నేడు దీపావళి, సంక్రాంతి కలిసినట్లు పండగ చేసుకుందామని పిలుపు



విజయవాడ (చైతన్యరథం): కచ్చితమైన తూకంతో రేషన్ సరుకులు అందిస్తామని ప్రజలకు ఇచ్చిన మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ విద్యాధరపురం సర్కిల్ లో షాప్ నెంబర్ 10, 15 చౌక దుకాణాలను మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత విజయవాడ విద్యాధరపురంలో వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లిన మంత్రి నాదెండ్ల స్వయంగా రేషన్ సరుకులు అందజేశారు. కొద్దిసేపు వృద్ధ దంపతులతో మాట్లాడారు.. కొత్త రేషన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డీలర్లు ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాధరపురం చెరువు సెంటర్‌లో రెండు షాపులను మంత్రి తనిఖీ చేశారు. బయట డిస్‌ప్లే బోర్డు ఏర్పాటు. ఇంటర్నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. డీలర్లు అందిస్తున్న మెటీరియల్ నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇంటింటికీ సేవ లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీల్లోపు ఉదయం సాయంత్రం వేళల్లో రేషన్ షాప్ నుంచి లబ్ధిదారులు వారి అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులు తీసుకున్న సౌకర్యం కల్పించామన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఇప్పటికి మూడు రోజుల్లో 62 లక్షల 14 వేల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులను అందించమన్నారు. అంటే దాదాపు 42.14 శాతం మందికి మూడు రోజుల్లో సరుకులు అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ లోపు వారి ఇంటి వద్దకే సరుకులు అందజేస్తామని మాటిచ్చామన్నారు. అందులో భాగంగా మూడు రోజుల్లో ఆరు లక్షల మందికి వారి ఇంటి వద్దనే సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ లోపు మిగిలిన వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు అందజేస్తామని వివరించారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం సౌకర్యవంతమైన వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న పాత విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. రేషన్ సరఫరాలో పొరపాట్లకు తావులేకుండా సేవా భావంతో పని చేయాలని డీలర్లకు సూచించారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, పొరపాట్లు లేకుండా రేషన్ పంపిణీ చేస్తుందన్నారు. ప్రజలు వారికి అనుకూలమైన సమయానికి, అనుగుణంగా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. వైసీపీ ఐదేళ్లు చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో అవినీతి చేశారు కనుకే ప్రజలు తిరస్కరించారన్నారు.

గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలుకుతూ ప్రజా తీర్పు వెల్లడై ఏడాది పూర్తయిన సందర్భాన్ని దీపావళి, సంక్రాంతి పండుగల కలబోతగా జరుపుకోవాలన్నారు. ఈ నెల 4వ తేదీ బుధవారం ప్రతి ఇంటి వద్ద రంగులతో ముగ్గులు వేసి ఆనందంగా జరుపుకోవాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి పండుగ జరిపారు.

# నవరత్నాలతో జగన్‌రెడ్డి నవమోసాలు : నెట్టెం రఘురామ్

**• పేదలకు వెన్నుపోటు పొడిచింది ఆయనే... కూటమి పాలనలో 70 శాతం హామీల అమలు**



జగ్గయ్యపేట(చైతన్యరథం): నవరత్నాలను నవమోసాలు చేసి పేదలకు వెన్నుపోటు పొడిచింది జగన్‌రెడ్డేనని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మండిపడ్డారు. మంగళవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మరల్చ డానికే వైసీపీ ధర్నాల డ్రామా ఆడుతుందని ధ్వజమెత్తారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. బాబాయ్‌ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరా తకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్‌రెడ్డిదన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచారన్నారు. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామంపెట్టి ప్రజలకు, మద్యపాన నిషేధంపై మాట తప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడు. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడు. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికు లను వెన్నుపోటు పొడిచాడు. బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడు.

**కూటమి పాలనలో 70 శాతం హామీలు అమలు**

కూటమి పాలనలో తొలిఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేసినట్లు తెలిపారు. రూ.4 వేలకు పింఛన్ పెంచినట్లు చెప్పారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నాం. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. మత్స్య కారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అం దజేశాం. 203 అన్న క్యాంటీన్లు తెరిచాం. 21 దేవాలయాల్లో నిత్య అన్నదానం ప్రారంభిస్తున్నాం. చెత్త పన్ను రద్దు చేశాం. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు విడుదల చేశాం. కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయతీలకు కేటాయించినట్లు చెప్పారు. రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని వివరించారు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించినట్లు చెప్పారు. 2025-26 బడ్జెట్‌లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు చంద్రబాబు అయితే..అసలైన వెన్నుపోటుదారుడు జగన్‌రెడ్డి అన్నారు. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. జగన్ ముఠా దుష్ప్రచారాలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి

**•కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా.. కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**



కాకినాడ (చైతన్యరథం): వెన్నుపోటు, గొడ్డలివేటుకు పేటెంట్‌దారుడైన జగన్‌రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని, ప్రజలంతా సైకో పాలనకు చరమగీతం పాడి సైకో జగన్ అనే వైరస్‌ను ఓటు శానిటైజర్‌తో ప్రక్షాళన చేసిన రోజు జూన్ 4 అని.. ప్రజలిచ్చిన తీర్పును వెన్నుపోటు అంటారా.. ప్రజలనే అవమానిస్తారా.. అంటూ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు ధ్వజమెత్తారు. వలసపాకలలోని తమ నివాసం వద్ద కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు వైసీపీ నేతలు చేపట్టిన వెన్నుపోటు ధర్నాను ఉద్దేశించి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్‌రెడ్డి తన ఉనికిని చాటుకునేందుకు అబద్ధపు ధర్నాలు చేపడుతున్నాడని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం తప్ప మరోకటి లేదని సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని.. గత ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచిన జగన్ ప్రభుత్వంలో తొలి ఏడాదిలో 10శాతం హామీలను కూడా అమలుచేయలేదని ఐదేళ్లల్లో 85శాతం హామీలకు జగన్ సర్కార్ ఎగనామంపెట్టిందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బైరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్‌ని హత్య చేసి ఆ మైన్‌ను రాజారెడ్డి కబ్జా చేశాడని.. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బైరైటీస్ గని యాజమాని అయ్యారన్నారు. కాంగ్రెస్‌ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి శివకుమార్ స్థాపించిన వైకాపాపార్టీని కబ్జా చేసి ఫౌండర్ శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్‌ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ.. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడన్నారు.

# రాష్ట్రానికి జగనే చేటు... జగన్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే నసీర్ ధ్వజం



గుంటూరు (చైతన్యరథం): దొంగలకు, దోపిడీదారులకు మద్దతు పలికే జగన్ లాంటి నాయకులతోనే రాష్ట్రానికి చేటు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ విమర్శించారు. వైఎస్ఆర్ సీపీ నిర్వహించనున్న వెన్నుపోటు దినోత్సవంపై మంగళవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో నసీర్ మాట్లాడారు. 151 సీట్లతో అధికారాన్ని అప్పగిస్తే ఐదేళ్లపాటు దోపిడీలు, ప్రజా కంటక పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని జగన్‌పై మండిపడ్డారు. తన అధికారాన్ని అనుయాయులకు మేలు చేకూర్చేలా దుర్వినియోగం చేశారని విమర్శించారు. జగన్ చేసిన ద్రోహాలన్నీ ఒక్కొక్కటి బయటకు రావడంతో భయపడి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని దుయ్యబట్టారు. జగన్ అధికారం చేపట్టిన వెంటనే అన్ని వర్గాలకు అన్యాయం చేశారని, ప్రధానంగా పేదోళ్లకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసేశారని గుర్తు చేశారు. మైనారిటీల హక్కులకు భంగం కలిగించారని, రంజాన్ తోఫా వంటి వాటిని తీసేశారని తెలిపారు. క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుకను ఆపేసిన నీదా ప్రజాపాలనంటే అని జగన్ ను సూటిగా ప్రశ్నించారు. ఒక్కొక్కరిపై 10 చొప్పున కేసులు ఉన్న రౌడీలకు మద్దతు తెలిపేందుకు తెనాలి పర్యటనకు వచ్చిన జగన్ ప్రజలకు ఏ ముఖం చూపిస్తారని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 10 నెల కాలంలోనే అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు కడుపునిండా అన్నం పెడుతున్నామని తెలిపారు. సామాజిక పింఛన్లను రూ.4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ పేరుతో దగా చేస్తే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో డీఎస్సీ ద్వారా నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చర్యలు తీసుకుందని వివరించారు. గత వైసీపీ పాలనలో మద్యం పాలసీని మార్చేసి దోపిడీకి తెర లేపారని వివరించారు.

# వెన్నుపోటు అనే పేరుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్‌రెడ్డి

**• శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కలమట వెంకటరమణ**



వెన్నుపోటు అనే పేరుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్‌రెడ్డి అని శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కలమట వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి వేసే ప్రతి అడుగు వెన్నుపోటు ఎలా ఉంటుందో చూపిస్తుందన్నారు. తన సొంత తల్లి, చెల్లికి చేసిన వెన్నుపోటు కంటే దారుణమైన వెన్నుపోటు మరోకటి లేదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేరును సైతం ఇతరుల నుంచి బలవంతంగా లాక్కున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో చేయలేని అనేక పనులను కూటమి ప్రభుత్వం కేవలం 12 నెలల్లో పూర్తి చేసిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా గుంతలు లేని రోడ్లు కనిపిస్తున్నాయని, నాడు వైసీపీ పాలనలో కనీసం గుంతలో తట్ట మట్టికూడా వేసిన పాపాన పోలేదన్నారు. దేశంలో ఏ పార్టీకి రాని విధంగా కూటమికి సీట్లు వచ్చాయని, ప్రజలు ఘోరంగా ఓడించినప్పటికి వైసీపీ సైకోల్లో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. అరాచక శక్తులను ప్రోత్సహిస్తున్న జగన్‌రెడ్డిపై వెంటనే కేసు నమోదు చేసి జైల్లో పెట్టాలని కలమట వెంకటరమణ డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి వేసే ప్రతి అడుగు వెన్నుపోటు ఎలా ఉంటుందో చూపిస్తుంది.

# నేరగాళ్లకు కొమ్ముకాస్తున్న జగన్‌రెడ్డి : బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి (చైతన్యరథం): ఆస్తికోసం తల్లిని చెల్లిని ఇంటి నుండి గెంటివేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని, ఐదు సంవత్సరాల పాలనలో 85% ఎన్నికల హామీలను ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని, సొంత బాబాయ్ వివేకానందరెడ్డిపై గొడ్డలి వేటు వేసి చంపి ఈ జగనాసురుడు, నేరగాళ్లకు, మోసగాళ్లకు గంజాయి ఉత్పత్తిదారులకు కొమ్ముకాసిన వ్యక్తి వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత జగన్‌రెడ్డికి లేదని, మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. వైసీపీ అధినేత జగన్ రెడ్డి జూన్ 4 వెన్నుపోటు దినంగా పిలుపు ఇవ్వడం చూస్తే ఓటు వేయని ప్రజలపై అక్కస్సుతో పిలుపు ఇచ్చినట్లు ఉందని, తన పాలనను ప్రజలు తిరస్కరించడానికి ఆయన వెన్నుపోటుగా వర్ణించి ప్రజల్ని దోషులుగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నాడని, ప్రజాస్వామ్యంలో ఇంత నీచనికృష్ట దుర్మార్గన్ని చూడలేదని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని నాగ జగదీష్ అన్నారు.జే బ్రాండ్ మద్యంతో ప్రజా ఆరోగ్యాన్ని పొట్టను పెట్టుకుని, 30 వేల మంది ప్రాణాలు తీసిన వెన్నుపోటుదారుడు జగన్‌రెడ్డిని, ఇసుక, మట్టి, గనులు, గ్రావెల్, భూములు, కబ్జాలతో రాష్ట్రాన్ని యదేచ్ఛగా కొల్లగొట్టిన జగన్ మురాను రాష్ట్ర ప్రజలు అధఃపాతాళానికి తొక్కేరని, జగన్‌రెడ్డికి 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారని యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు, విద్యావంతులు, మధ్య తరగతి, వారు అందరూ కలిసి అవినీతి అసమర్థపాలనకు చరమగీతం పాడారని, ఓటమికి గల కారణాలను సమీక్షించకుండా, జగన్ రెడ్డి నేరస్తులను పరామర్శించడానికి జైలు యాత్ర చేస్తున్నాడని జగన్ రెడ్డిని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. నాడు కాంగ్రెస్ ను అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకొని కాంగ్రెస్ పార్టీ రాజకీయ జీవితం ఇచ్చిన అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి, వైసీపీ పార్టీని స్థాపించాడని, నాగ జగదీష్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4000 పెన్షన్ పెంచి ఇస్తున్నారని, మెగా డీఎస్సీ ప్రకటన చేసి 16,436 పోస్టులకు ఈ నెలలోనే పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఉచిత దీపం పథకం ఇస్తున్నారని, ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేశారని, జూన్ నెలలో తల్లికి వందనం అర్హులైన అందరికీ 15000 చొప్పున చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు, అన్నదాత సుఖీభవ ఈ నెలలోనే రైతులకు విజయవంతం కాబోతుందని, వైసిపి ఐదు సంవత్సరాలు పాలనలో రోడ్లకు చుక్కలు చూపించిన రోడ్లకు 1200 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టి 20,000 కిలోమీటర్లు బాగు చేయడం జరిగిందని, మత్స్యకార భరోసా కింద ప్రతి వ్యక్తికి రూ.20,000 చొప్పున 259 కోట్లు అందజేశామని, అనేక పథకాలకు శ్రీకారం చుట్టి అన్ని వర్గాలకు మేలు చేస్తున్నారని, ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఈ నేరస్తులకు కంటికి కనపడలేదని కళ్ళకు కనబడదం లేదా అని నాగ జగదీష్ జగన్ రెడ్డి ప్రశ్నించారు.

# పెదకూరపాడులో రూ.84 కోట్లతో అభివృద్ధి పనులు

పెదకూరపాడు(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి రూ.84.10 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పల్లె అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలు పొందాలి అన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. కూటమి ప్రభుత్వ హామీ లకు కార్యరూపం దాల్చుతూ నిధులు తీసుకువచ్చి వాటిని సమర్థవంతంగా వినియో గించడంలో అంకితభావంతో పనిచేస్తున్నామని వివరించారు. ఇది ఆరంభం మాత్రమే నని..రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు నిధులు తీసుకు రావడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

## వెన్నుపోటు అనే పదానికి నిలువెత్తు నిదర్శనం జగన్

●మండిపడ్డ కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్




కాకినాడ (చైతన్యరథం): వెన్నుపోటు అనే పదానికి నిలువెత్తు నిదర్శనం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) పేర్కొన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా ప్రకటించడం జరుగుతుంది నిజానికి వెన్నుపోటు అనే పదానికి నిలువెత్తు నిదర్శనం జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. వాస్తవానికి జూన్ 4వ తేదీ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సువర్ణ అధ్యాయం ప్రారంభమైన రోజు అని, దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం పాడిన రోజు అని అన్నారు. గత వైసీపీ పాలనలో చేసిన అరాచకాలకు చరమగీతం పాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు జూన్ 4వ తేదీ పండుగ దినమని, ఆరోజు రాష్ట్ర ప్రజలంతా సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర, కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న, కరప మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతిరావు, కొజు నెహ్రూ, లోవరాజు, గేసాల శ్రీనివాస్, మార్కండేయులు, దొరబాబు, గుమ్మల వీరబాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల దృష్టిని మళ్లించేందుకే దొంగ డ్రామాలు

● వైసీపీ నాయకుడు జగన్‌రెడ్డిపై మండిపడ్డ గన్ని వీరాంజనేయులు



భీమడోలు (చైతన్యరథం): కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించేందుకే జగన్‌రెడ్డి దొంగ డ్రామాలు ఆడుతున్నారని, తెనాలి పర్యటన నేపథ్యంలో సైకోలు చేసిన వీరంగం మాములుగా లేదన్నారు. ఆప్కాబ్ ఛైర్మన్, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్స్‌లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్‌ని హత్య చేసి ఆ మైన్‌ను రాజారెడ్డి కబ్జా చేశాడు.. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యాజమాని అయ్యారు. కాంగ్రెస్‌ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడు. శివకుమార్ స్థాపించిన వైకాపాపార్టీని కబ్జా చేసి ఫౌం శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచాడు. ఎత్తుకొని పెంచిన బాబాయ్‌ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడు. ఐదేళ్ల పాలనలో 85శాతం హామీలు ఎగనామంపెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు. మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడు. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడు. అన్నక్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడు. బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడు." అని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదు.. సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు.. అసలైన వెన్నుపోటు దారుడు జగన్‌రెడ్డి.. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉంది.. జగన్ ముఠా దుష్ప్రచారాలు తిప్పికొట్టి అభివృద్ధి-సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

## రేషన్ షాపులను పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్, దూండి రాకేష్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలో పునఃప్రారంభం అయిన రేషన్ షాపులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ సందర్శించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా విజయోత్సవ వేడుకలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్, జనసేన నాయకురాలు విజయలక్ష్మి, టీడీపీ స్థానిక నాయకులు యాదుపాటి రామయ్య, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అసలైన వెన్నుపోటుదారుడు జగనే

● ప్రజలు భూస్థాపితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదు

● కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామా

● మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): వెన్నుపోటు, గొడ్డలివేటుకు పేటెంటు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేనని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ధ్వజమెత్తారు. ప్రజలు ఆ పార్టీని భూస్థాపితం చేసి 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదని ఆయన మండిపడ్డారు. తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెన్షన్ హాలులో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మీడియాతో మాట్లాడుతూ... రేపు వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదమని, అది వైసీపీకి తద్దినం పెట్టే రోజుగా నిర్వహించుకుంటే బాగుంటుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అసలైన వెన్నుపోటుదారుడు జగనేనని విమర్శించారు. ఆస్తి కోసం తల్లిని చెల్లిని జగన్ ఇంట్లోనుంచి బయటకు నెట్టేశాడని అంతకన్నా పెద్ద వెన్నుపోటు ఏముంటుందని ప్రశ్నించారు. చిన్నాన్నపై గొడ్డలి వేటు అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిందని ప్రజలు ఏడాదిగా ఆనందంగా ఉన్నారని, మద్యం, క్వార్ట్జ్, ఖనిజం కేసుల్లో వైసీపీ వారు ఉన్నందున ఆ కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వెన్నుపోటు దినం డ్రామాలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు, ఎన్నో వేధింపులతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిగా ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. జగన్ హయాంలో సంక్షేమ పథకాలకు వెన్నుపోటు పొడిచి ఆ నిధులను దారిమళ్లించారని ఆయన మండిపడ్డారు. కార్మికులకు అన్యాయం చేశారని, మెగా డీఎస్సీ వేయకుండా నిరుద్యోగ యువతకు వెన్నుపోటు పొడిచారని, ఇలా అనేక విధాలుగా వెన్నుపోటు పొడిచిన వైసీపీ రేపు వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదమని విమర్శించారు.అందుకే జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు మేరకు రేపు జగన్ ప్రభుత్వ పీడ వదిలి ఏడాది-కూటమి ఏడాది సుపరిపాలనను ప్రజలకు తెలియ చేసేందుకు చేపట్టిన కార్యక్రమం రాజమండ్రిలో కూడా నిర్వహిస్తున్నామని ఆదిరెడ్డి వాసు చెప్పారు. నందం గనిరాజు జంక్షన్ నుంచి జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు చేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రోడ్లు, మౌళిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతుంటే ప్రజలు ఆశీర్వదించిస్తున్నారని ఆయన వివరించారు. చిత్తుగా ఓడినా వైసీపీ ఈ ఏడాదిలో బాధ్యతగా వ్యవహరించి ప్రజల పక్షాన పోరాడిన దాఖలాలు లేవని, ఆ పార్టీకి కూటమి ప్రభుత్వం ఆ అవకాశం ఇవ్వలేదని ఆయన వ్యాఖ్యానించారు. రాజకీయంగా భూస్థాపితం అయిన వైసీపీ ఉనికి కాపాడుకోవడానికి వేస్తున్న వేషాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఓడినా వైసీపీ వారి సైకో మనస్తత్వం మారలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వ కళ్లు వేరు, వైసీపీ వారి కళలు వేరని, కూటమి ప్రభుత్వం కూచిపూడి, భరత నాట్యం, చిత్రలేఖనం ప్రోత్సహిస్తుంటే, వైసీపీ గోరంట్ల మాధవ్, అంబటి రాంబాబులాంటి జాతి రత్నాలు కళా విన్యాసాలు చేస్తుంటారని ఆయన ఎద్దేవా చేశారు.

# వెన్నుపోటు... గొడ్డలివేటుకు పేటెంట్ జగన్‌దే

అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసమే జగన్ అజెండా

గంజాయి అమ్మే రౌడీ మూకలకు జగన్ పరామర్శ సిగ్గుచేటు

జగన్ ఇకనైనా కుట్ర పూరిత రాజకీయాలను మానుకోవాలి

రంగులరెడ్డి.. ఇప్పటికైనా చీప్ పాలిట్రిక్స్ మానుకో : వీరంకి హెచ్చరిక



విజయవాడ (చైతన్యరథం): వెన్నుపోటు.. గొడ్డలివేటుకు పేటెంట్ హక్కు మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌దేనని, అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసమే జగన్ అజెండా అని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం జగన్ నిర్వహించిన తెనాలి పర్యటనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలను గురుమూర్తి ఖండించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. గంజాయి, మాదక ద్రవ్యాలు అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలని, తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. రౌడీమూకలు, గంజాయి బ్యాచ్ పోలీసులపై దాడులు చేస్తే వారు ఊరుకుంటారా..?, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుంటే మౌనంగా ఉంటారా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. ఆయన క్రిమినల్ బుద్ధి ఇంకా మారలేదన్నారు. నాడు అమర్నాథ్, డ్రైవర్ సుబ్రమణ్యం కుటుంబాలను కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ వీరంకి ఫైర్ అయ్యారు. జగన్ను తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ దుమ్మెత్తిపోశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్కు లేదంటూ తూర్పారపట్టారు. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిట్రిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్ గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమేనన్నారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే జగన్ ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు. వైఎస్ వివేకాను చంపితే బాధిత కుటుంబసభ్యులకు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. జగన్ మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తెనాలి పర్యటనలో పోలీసు వాహనం మీద ఎక్కి వికృత చేష్టలకు పాల్పడిన సైకో అని వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పైశాచిక సైకోలకు మద్దతు పలకడానికి వెళ్లేందుకు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు.జగన్ 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొల్పి అరాచకాలను మళ్లీ మొదలెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పోలీసుల వాహనం మీద హల్చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

**వెన్నుపోటు కాదు..గొడ్డలిపోటు దినమని పెట్టాలి**

ఎన్డీఏ ప్రభుత్వ తీరును ఎండగడతామని, ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందంటూ వైకాపా అధినేత 'వెన్నుపోటు దినం' పేరుతో చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని, 'వెన్నుపోటు దినం' కాదు.. 'గొడ్డలిపోటు దినం' అని పేరు పెడితే బాగుండేదని వీరంకి ఎద్దేవా చేశారు. పార్టీ కోసం పరితపించి పార్టీ అధికారంలోకి తీసుకురావటంతో కీలక భూమిక పోషించిన తల్లి.. చెల్లిని జగన్ అధికారంలోకి వచ్చాక ఏవిధంగా వెన్నుపోటు పొడిచారో అందరికీ తెలుసని, నేటి రాజకీయాల్లో జగన్ను మించిన వెన్నుపోటుదారు.. ల్యాండ్, వైన్, మైన్ మోసగాడు మరొకరు ఉండరని, ప్రజాసంక్షేమ పాలనందిస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబును విమర్శిస్తే నాలుక చీరేస్తామని.. ఖబడ్దార్ జగన్..! అంటూ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి హెచ్చరించారు.

# పేదవారి ఆరోగ్యాన్ని నిలబెట్టే సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి

**● సీఎం సహాయనిధి రూ.70 లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): పేదవారి ఆరోగ్యాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సంజీవనిలాగా పనిచేస్తోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విధానాన్ని అందించేందుకు కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాగ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం 55 మంది లబ్దిదారులకు రూ.70,71,253 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ... నారా చంద్రబాబునాయుడు పేదవారి సంక్షేమం, ఆరోగ్యం గురించి నిరంతరం పరితపిస్తున్నారని, అన్నివేళలా పేదవారికి అండగా నిలవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఆపదలో, అవసరంలో ఉన్న పేదవారికి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తూ నిలవడం కూటమి ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. కూటమి పాలనలో పారదర్శకంగా, అర్హత ఉన్న ఎవరికైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్నారని, నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

# సుపరిపాలన మొదలై... జగనాసుర పీడ విరగడై ఏడాది : యరపతినేని

**● జూన్ 4వ తేదిన పెద్దఎత్తున సంబరాలు జరుపుకోవాలని పిలుపు**



గురజాల (చైతన్యరథం): నేటికి జగనాసుర వధ జరిగి, ఒక సైకో ప్రభుత్వం గద్దె దిగి, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిందని టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. వన్ సైడ్ మెజార్టీతోని 164 సీట్లతో అధికారంలోకి వచ్చిన రోజు, ఆర్థిక వ్యవస్థ పతనం కావటానికి కారకుడైన జగన్మోహన్‌రెడ్డి గద్దె దిగిన రోజు, అటువంటి రోజు ఒక పండుగ రోజు. ఎన్డీఏ శ్రేణుల్లో ఒక పండుగ లాంటి వాతావరణం జరుపుకునే పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో ఉందన్నారు. కానీ వైసీపీ నాయకులు దానిని వెన్నుపోటు దినంగా భావిస్తున్నారని, ప్రజలు ఇచ్చిన తీర్పును వెన్నుపోటు దినంగా పాటిస్తున్నారంటే ప్రజల తీర్పును అపహాస్యం చేస్తున్నట్లేనన్నారు. తల్లిని, చెల్లిని వంచించిన వాడు అసలు సిసలైన వెన్నుపోటుదారుడు... బాబాయిని గొడ్డలి పోటుతో చంపి గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం చేసిన జగన్... నిజమైన వెన్నుపోటుదారుడు... నమ్మి ఓట్లు వేసి 151 సీట్లు ఇచ్చిన ప్రజల్ని వంచించిన నయవంచకుడు జగన్‌రెడ్డి. అలాంటి వ్యక్తి నేడు నీతి, న్యాయం, అన్యాయం గురించి మాట్లాడటం వింతగా ఉందన్నారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అధోగతి నుంచి బ్రహ్మాండంగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు. రాజధాని లేని రాష్ట్రం నుండి అమరావతిని రాజధానిగా కట్టుకునే పరిస్థితికి మనం వచ్చామని, రాష్ట్రం ఆర్థిక ప్రగతి పట్టాల వైపు పరిగెడుతుందన్నారు. 2019 - 24 మధ్య గంజాయ బ్యాచ్‌ని ప్రోత్సహించింది జగనేనని, అధికారం కోల్పోయినప్పటికి రౌడీలు, గుండాలు, దోపిడీదారులు, గంజాయి గ్యాంగులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. నరకాసుర వధ జరిగినప్పుడు ప్రజలు ఎంత సంతోషంగా సంబరాలు జరుపుకున్నారో నేడు అంతే స్థాయిలో ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. వైసీపీ పీడ విరగడైన జూన్4వ తేదిన ఎన్డీయే శ్రేణులు పెద్దఎత్తున సంబరాలు నిర్వహించాలని, బాణాసంచా కాల్చి పండుగ చేసుకోవాలని యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం



గుంటూరు నగర మేయర్ మరియు స్టాండింగ్ కమిటీ చైర్మన్ కోవెలమూడి రవీంద్ర (నాని) అధ్యక్షతన గుంటూరు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ నందు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి ప్రజోపయోగకరమైన పలు అంశాలను ఆమోదించారు. జరిగింది. ఈ సమావేశంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎస్.ఈ నాగమల్లేశ్వరరావు, సీఎంవోహెచ్ వైద్యుడు అమృతం, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఈరంటి వరప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, షేక్ మీరవాలి, దాసరి లక్ష్మీ దుర్గ, ముప్పవరపు భారతి, నగర పాలక సంస్థ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# గన్నవరంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధిపై కరపత్రం



గన్నవరం (చైతన్యరథం): ఎమ్మెల్యేగా యార్లగడ్డ వెంకట్రావ్ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆయన అభిమానులు కరపత్రాలు ముద్రించి విడుదల చేశారు. గన్నవరం ఎమ్మెల్యేగా వెంకటరావు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ కరపత్రంలో వివరించారు. నియోజకవర్గంలోని పోలవరం కాలువ పరివాహక ప్రాంతంలో రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు రూ.1.25 కోట్ల సొంత నిధులతో ఉన్న మోటార్లను కొనుగోలు చేసి రైతులకు ఉచితంగా ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అరాచకాలు అక్రమాలకు నిలయమైన గన్నవరం నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉంచేందుకు కృషి చేస్తానన్న యార్లగడ్డ ఆదిశగా చేస్తున్న ప్రయత్నాలను కరపత్రంలో సోదాహరణంగా వివరించారు. గన్నవరం దశ దిశ మార్చేందుకు యార్లగడ్డ చేస్తున్న కృషిని ఈ కరపత్రంలో వివరించడంతోపాటు నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు పారిశ్రామిక అభివృద్ధికి యార్లగడ్డ చేస్తున్న శ్రమను ఇందులో పొందుపరిచారు. మల్లవల్లి పారిశ్రామిక వరకు పున్నర్ వైభవం తీసుకొచ్చేందుకు యార్లగడ్డ పడుతున్న తపనను ఈ కరపత్రంలో ముద్రించారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే..కూటమి ప్రభుత్వం నిధులిచ్చింది

**● నియోజకవర్గ ప్రజల తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చికలూరిపేట (చైతన్యరథం): “చిలకలూరిపేట పట్టణంలోని ఏరియా వైద్యశాల (100 పడకల ఆసుపత్రి) అభివృద్ధికి సంబంధించిన నిధుల మంజూరు ఉత్తర్వులు వెలువడటం సంతోషంగా ఉంది. గత అసెంబ్లీ సమావేశాల్లో రైతుల సమస్యలతో పాటు ఆసుపత్రి అభివృద్ధి ఆవశ్యకతను, రోగుల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఆనాడే శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తాను అడిగిన ప్రశ్నలకు వైద్యారోగ్య శాఖమంత్రి సత్యకుమార్ స్పందించారు. ప్రాధాన్యతల ప్రకారం వీలైనంత త్వరగా నిధులు విడుదలయ్యేలా చూస్తామని మంత్రి చెప్పడం జరిగింది. ఆ క్రమంలో భాగంగా తాజాగా ప్రభుత్వం నుంచి రూ. 9.45కోట్లు విడుదలైనట్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏరియా ఆసుపత్రిలోని సమస్యలు, రోగుల ఇబ్బందులపై గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. ప్రజలు, వైద్యసిబ్బంది ఎన్నిసార్లు సమస్యల గురించి చెప్పినా, గత పాలకులు పట్టించుకోలేదు. కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక సమస్య నా దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియచేశాను. చేపట్టాల్సిన పనుల వివరాలతో సమగ్ర నివేదిక తయారుచేసి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖాధికారులకు అందించడం జరిగింది. చంద్రబాబుకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.

# విద్యుత్ కోతలు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): విద్యుత్ కోతలు లేకుండా చూడాలని, ప్రజలు కష్టపడితే సహించేది లేదని, సమస్యల పరిష్కారంపై విద్యుత్ అధికారులు దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ఉదయం సమావేశం అయ్యారు. గ్రామాల్లో విద్యుత్ కోతలు, టిడ్కో కాలనీలో విద్యుత్ సమస్యలు, నియోజకవర్గంలోని సమస్యలపై అంశాల వారీగా అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన వివరణపై ఎమ్మెల్యే రాము అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నియోజకవర్గంలో విద్యుత్ శాఖ పనితీరు అధ్వాన్నంగా ఉందని, ఇకనుంచైనా తీరు మార్చుకోవాలని సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. నిర్లక్ష్యం విడకుంటే సమస్యల పరిష్కారం కోసం పైస్థాయికి వెళతానని సమావేశంలో ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై శాఖపరంగా సమావేశం నిర్వహించి... పూర్తిస్థాయి నివేదిక, సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రమైన ప్రణాళికతో రావాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.

# కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తాను : ఎంపీ కేశినేని శివనాథ్

**● ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌తో కలిసి పలు ప్రాంతాల్లో రైల్వే సమస్యలు పరిశీలన**



కొండపల్లి (చైతన్యరథం): అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద మైలవరం నియోజకవర్గంలోని రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి కావటంలో మైలవరం ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయింది. ఇదే విధంగా అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి కూడా కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని కొండపల్లి, రాయనపాడు రైల్వేస్టేషన్లను, ఆయా స్టేషన్లో పరిధిలోని సమస్యలను మంగళవారం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. కొండపల్లి రైల్వే స్టేషన్ మొత్తం పరిశీలించిన ఎంపి కేశినేని శివనాథ్ స్టేషన్ మాస్టర్ తోపాటు, స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ రైల్వే స్టేషన్‌లో రద్దీ తగ్గించి ప్రయాణికులను వేగంగా గమ్యస్థానాలకు చేర్చేలా రైల్వేశాఖ రాయనపాడు స్టేషన్ శాటిలైట్ స్టేషన్‌గా అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద మోడల్‌గా తీర్చిదిద్దిందన్నారు. రాయనపాడు రైల్వే స్టేషన్లో మూడు, నాలుగు నెంబర్ ప్లాట్ ఫామ్స్ కూడా రెడీ కాబోతున్నాయన్నారు. రాయనపాడు రైల్వే స్టేషన్ త్వరలో ప్రారంభం కాబోతుందని, ఇక్కడ మరిన్ని రైళ్లు ఆగేవిధంగా చూస్తామన్నారు. ఇక్కడినుంచి ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.

అనంతరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ఎంతో ప్రఖ్యాత చరిత్ర కలిగిన కొండపల్లి రైల్వేస్టేషన్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధికి దూరంగా వున్న కొండపల్లి రైల్వేస్టేషన్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ఇక రాయనపాడు రైల్వే స్టేషన్‌లో ప్రధాన స్టేషన్ల తరహాలోనే సదుపాయాలు కల్పించారన్నారు. ప్లాట్‌ఫాంల నిర్మాణం, వెయిటింగ్ హాల్, టికెట్ కౌంటర్, స్టేషన్ మాస్టర్ గదిని నిర్మించారన్నారు.

# దివ్యాంగులకు అండగా ట్రై సైకిళ్ల పంపిణీ పండుగ

**- నేడు రూరల్ నియోజకవర్గ కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం, ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ**

**- వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి, హాజరు కానున్న ఎంపీ వేమిరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి**

నెల్లూరు, (చైతన్యరథం): దివ్యాంగులకు అండగా నిలుస్తూ వారి మదిలో సంతోషం నింపుతూ ఉన్నత్తాశయంతో నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో చేపట్టిన ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి విస్తరించింది. బుధవారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనుండగా వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే సభా ప్రాంగణానికి ట్రై సైకిళ్లు చేరుకున్నాయి. ట్రై సైకిళ్ల పంపిణీ అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గస్థాయి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరుగుతుంది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజకీయాల్లో సరికొత్త



ఒరవడికి శ్రీకారం చుడుతూ.. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేల సహకారంతో ఇప్పటికే కోవూరు, ఉదయగిరి, కందుకూరు, కావలి నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు, దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ పూర్తి చేయగా ఆత్మకూరులో మంత్రి ఆనంతో ఆత్మీయ సమావేశం నిర్వహించి ట్రైసైకిళ్ల పంపిణీ చేశారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ చేపట్టగా.. ఇప్పటికే ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, కందుకూరు, కావలి నియోజకవర్గాల్లో ఎంపీ వేమిరెడ్డి ట్రై సైకిళ్లు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ విలువ రూ.45 వేలకు పైనే ఉండగా.. ట్రై సైకిళ్లు అందించడంతో పాటు వాటి నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపు 100 మంది దివ్యాంగులను గుర్తించి వారికి ట్రై సైకిళ్లు అందించనున్నారు. ఇప్పటివరకు పూర్తయిన నియోజకవర్గాల్లో దాదాపు 800 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి ట్రై సైకిళ్ల పంపిణీ, ఆత్మీయ సమావేశం ఈ నెల 4న బుధవారం ఉదయం 10:00 గంటలకు నెల్లూరు సమీపంలోని కనుపర్తిపాడులో ఉన్న వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారు. సమావేశానికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు.

# గంజాయి బ్యాచ్‌కు సిగ్గుమాలిన జగన్ పరామర్శ

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎద్దేవా**



దర్శి, (చైతన్యరథం): తెనాలిలో పోలీసులు పై దాడి చేసిన రౌడీషీటర్లు గంజాయి బ్యాచ్‌కి అండగా నేనున్నానంటూ తనపై వస్తున్న కుంభకోణాల నుండి ప్రజలను పక్కదారి పట్టించేందుకు పరామర్శలు చేపట్టడం సిగ్గుచేటుగా ఉందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విమర్శించారు. మంగళవారం ఒక ప్రకటనలో జగన్ తెనాలిలో చేసిన నాటకీయ యాత్రపై విరుచుకుపడ్డారు. సైకో జగన్ రెడ్డి మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తూ పోలీస్ వాహనాలపై హల్చల్ చేయడం, పోలీసుల మనోధైర్యం దెబ్బతీయడమేనని ఆమె విమర్శించారు. కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం కష్టపడుతూ ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల బాగు కోసం ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న తరుణంలో చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి పాల్పడుతున్న ఘాతుకు చర్యలకు ప్రజలే సమాధానం చెప్తారని ఆమె హెచ్చరించారు.

## పూడికతీత పనులు పూర్తి

నెల్లూరు, (చైతన్యరథం): మంత్రి డాక్టర్ నారాయణ నెల్లూరు సిటీ కార్పొరేషన్ కమిషనర్ ఓ.వై నందన్ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో70 శాతం పూడికతీత పనులు పూర్తయ్యాయని నెల్లూరు సిటీ 47 డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక ప్రజలకు మేరకు ఒకేసారి డీసిల్టింగ్ పనులు ఆ వెంటనే తక్షణమే ట్రాక్టర్ ద్వారా లిఫ్టింగ్ పనులు వేగవంతంగా చేపట్టారు.



# అసలు వెన్నుపోటుదారుడు జగనే

కుప్పం, (చైతన్యరథం): కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ధర్నాల డ్రామా ఆడుతున్న జగనేఅసలు వెన్నుపోటుదారుడని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం తదితర టీడీపీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ వేరువేరుగా సమావేశాలు నిర్వహించి ముక్తకంఠంతో జగన్ ముఠాపై విరుచుకుపడ్డారు.గంపగుత్తగా 151 సీట్లు కట్టబెడితే తొలి ఏడాది కనీసం పట్టుమని పది శాతం హామీలను కూడా జగన్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం 70 శాతం హామీలను అమలు చేసిందన్నారు. జగన్ సర్కార్ దేళ్లలో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిందన్నారు. జగన్ పుట్టు పూర్వోత్తరాలన్నీ నేరమయమేనని, వెన్ను పోట్లు, గొడ్డలి వేట్లేనని విరుచుకుపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా ఆ ఓనర్‌నే హత్య చేసి ఆ కబ్జా చేసిన ఘనుడన్నారు. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యజమాని అయ్యారు. ఆ వారసత్వం పుచ్చుకున్న జగన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని రూ. లక్షల కోట్లు దోచుకుని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని స్థాపించాడన్నారు. అక్కడ కూడా శివకుమార్ స్థాపించిన వైకాపాను కబ్జా చేసిఅతనికి వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకుని పెంచిన బాబాయ్‌ని గొడ్డలి వేటుతో నరికి



చంపిన కిరాతక జగన్‌కు రక్తసంబంధానికి సైతం వెన్నుపోటు పొడిచాడన్నారు.ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడన్నారు. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడన్నారు. మద్యపాన నిషేధంపై మాట తప్పి విషపూరిత మద్యం తాగించి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడన్నారు. మెగా డీయస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడు. అన్నా కాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడన్నారు. కూటమి పాలనలో మొదటి ఏడాదిలోనే 70 శాతం హామీల అమలు చేశామన్నారు. మొదటి నెలలోనే రూ. 4వేలు పింఛన్ పెంచి అమలు చేసామన్నారు. నెలకు రూ. 2720 కోట్లు, ఏడాదిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామన్నారు. దీపం - కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఇప్పటికి కోటి సిలిండర్లు ఇచ్చామన్నారు. ఈ పథకం కోసం ఏడాదికి రూ. 2684 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజల పాలిట మహమ్మారిగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసామన్నారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం మొదలుపెట్టామన్నారు. ఇప్పటికే రూ. 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగు చేసామన్నారు. మళ్ళీ వర్షాలు వచ్చాయని, దెబ్బతిన్న రోడ్లను బాగుచేస్తామని చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియ అని గత ప్రభుత్వంలా వదిలే ప్రసక్తి లేదని చెప్పారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేసామన్నారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ. 20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందజేశామన్నారు. 203 అన్నా కాంటీన్లు తెరిచామని 21 దేవాలయాల్లో నిత్యా అన్నదానం ప్రారంభించామని వెల్లడించారు. చెత్త పన్ను రద్దు చేసామన్నారు. గత ప్రభుత్వం పన్ను వేసింది కానీ .. 83 లక్షల టన్నుల చెత్త తీయలేదు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 1674 కోట్లు విడుదల చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో రూ. 990 కోట్లు పంచాయితీలకు కేటాయించి రూ. 4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలను పునరుద్దరించామన్నారు. నాయీ బ్రాహ్మణుల వేతనాలు రూ. 25 వేలకు పెంచామన్నారు. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేయడమే గాక పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ 200కు యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించామన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏరాటు చేసాం. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు మొత్తం రూ. 98 వేలు సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సంక్షేమం,



# అమృత్ పథకంలో వైసీపీ అవినీతి బాగోతం

**వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అక్రమాలను ఎండగట్టిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

కావలి, (చైతన్యరథం): పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రవేశపెట్టిన అమృత్ పథకం పనుల్లో భారీ అవినీతి చోటు చేసుకుందని, కోట్ల రూపాయలు దిగమింగారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం అవుతున్న సందర్భంగా మంగళవారం ఆయన వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పుర ప్రముఖులు, వివిధ వర్గాల వారికి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, గత ఐదేళ్ల కాలంలో జరిగిన విధ్వంసం పై కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కళ్యాణ మండపంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అమృత్ పథకం పైలాన్ కూల్చబోతున్నారన్న సమాచారం ఉందని, కూల్చవద్దని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, అప్పటి డిఎస్పీ, కమిషనర్, తహశీల్దార్ లకు ఏప్రిల్ 10, 2020 న జర్నలిస్టులు అందజేసిన లేఖను, అదే రోజు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జూన్ 12వ తేదీన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తానని తెలిపిన వీడియో, 11వ తేదీ రాత్రి జరిగిన విధ్వంసం, మండాడి చెరువులో వాటి శిధిలాల వీడియోను ఈ సందర్భంగా బహిర్గతం చేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్ క్లబ్ వద్దని జర్నలిస్టు వారించినా మాజీ ఎమ్మెల్యే పెడ చెవిన పెట్టారని, 11వ అర్ధరాత్రి కూల్చి, 12వ తేదీ ఆ స్థలంలో శంకుస్థాపనకు రావడం కూడా జరిగిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి తెలిపిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ప్రభుత్వ ఆస్తి అయిన పైలాన్ ధ్వంసం అయితే ఆ పైలాన్ని ఆఫ్ట్రాల్ అంటూ ప్రతాప్ రెడ్డి మాట్లాడటం దుర్మార్గం అన్నారు. రూ.57.92 కోట్లతో అమృత్ పథకం టెండర్లను కేఎస్ఎల్ఆర్ కంపెనీ దక్కించుకుందని, ట్యాంకులు మాత్రమే కట్టారని, 160 కిలోమీటర్ల పైప్ లైన్లకు గాను 83 కీమీ పైప్ లైన్ వేయకుండా రూ.13 కోట్లు దోచుకున్నారన్నారు. ఈ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో నిజం బయటకు రావాలన్నారు. పైప్ లైన్ వేయకుండా తాగునీటి కొరత సృష్టించడం ద్వారా గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల నీటి ట్యాంకర్ల తో రూ.9.55 కోట్ల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. పనులు జరగకపోవడం వలన అమృత్ పథకం క్రింద ప్రజల నుండి వసూలు కావలసిన నీటి పన్ను 4.51కోట్లు కోల్పోవలసి వచ్చిందన్నారు. దీని వల్ల రూ.27 కోట్ల తాగునీటి భారం మున్సిపాలిటీపై పడిందన్నారు. అమృత్ పథకానికి మున్సిపాలిటీ రూ.51.92 కోట్ల రుణాలు తెచ్చిందని, అసలు తీర్చకపోగా ఇప్పటికే వడ్డీ చెల్లిస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రాలేదని తెలిపారు. కావలి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగితే కౌన్సిల్‌కు అన్నీ తెలుస్తాయని, ఎన్నికలు జరగకుండా చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి దన్నారు. ప్రెస్ క్లబ్ కోసం అమృత్ పైలాన్ ధ్వంసం చేసిన ప్రతాప్ కుమార్ రెడ్డి ఐదేళ్లలో పైలాన్ ఎందుకు కట్టించలేక పోయాడని ప్రశ్నించారు. ఇదే అమృత్ పైలాన్ ను నా సొంత నిధులతో శంకుస్థాపన చేసి నిర్మిస్తాని తెలిపారు. 94 శాతం అమృత్ పథకం పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారని, కానీ పనులు మాత్రం చేయలేదన్నారు. దోషులను శిక్షించేందుకు విజిలెన్స్ కమిటీ వేద్దామా? అని ప్రజలను ప్రశ్నించారు. నీటి శుద్ధి ప్లాంట్ 84 శాతం పూర్తి చేశారని చెబుతున్నా పనులు చేయలేదని, ఇక్కడా డబ్బులు దోచేశారని తెలిపారు. ఉదయగిరి రోడ్డులోని జాతీయ రహదారిపై మున్సిపాలిటీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి వచ్చే పైప్ లైన్ ధ్వంసం చేశారని, దీని విలువ 7.40 కోట్లు అని, ఎలాంటి నష్ట పరిహారం జాతీయ రహదారి సంస్థ నుండి రాబట్ట కుండా కాంట్రాక్టర్లతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కుమ్మక్కు అయ్యాడని మండిపడ్డారు. దానిని ప్రస్తుతం రికవరీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఒక్క తాగునీటి పథకంలోనే రూ.35 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు.






# రాష్ట్రంలో జగన్, రాప్తాడులో తోపుదుర్తి వెన్నుపోటు దిగ్గజాలు

**ఓట్లు వేసిన పాపానికి ఐదేళ్లు నరకం చూపించారు... ఇప్పుడు ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తున్నారు...**
**ధ్వజమెత్తిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**



అనంతపురం, (చైతన్యరథం): రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందన్నారు. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆకుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్‌ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్‌కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్ల పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు.

## ప్రకాష్ రెడ్డీ అంతే

2019ఎన్నికలకు ముందు ఏడ్చిన ఏడుపులు చూసి ప్రజలు ఓట్లు వేస్తే.. అటు సొంత పార్టీ కార్యకర్తలు, ఇటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ప్రకాష్ రెడ్డేనని ఎమ్మెల్యే సునీత అన్నారు. అధికారంలో ఉండగా కార్యకర్తల్ని పట్టించుకోలేదు సరికదా.. వారి భూముల్ని కాజేసిన తోపు ప్రకాష్ రెడ్డి ఇప్పుడు ఎక్కడ శవం కనిపించినా.. దానిపై రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డిని చంపాలనుకున్నారంటూ నోటికొచ్చింది మాట్లాడుతూ పార్టీలో ఇప్పుడు సానుభూతి పొందాలని చూస్తున్నారన్నారు. ప్రకాష్ రెడ్డి గురించి వాస్తవాలు చెప్పాలంటే.. సొంత పార్టీ కార్యకర్తలను అడిగితే అన్ని వివరాలు చెబుతారన్నారు. గతంలో పేరూరు జలాశయంకు నీరు తెస్తానంటూ ప్రగల్భాలు పలికి.. కనీసం ఒక్క తట్టెడు మట్టి కూడా తీయని వెన్నుపోటు దారుడు ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇప్పుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తుంటే.. గ్రామాల్లోకి వెళ్లి రైతుల్ని రెచ్చగొడుతున్నారన్నారు. ఈ ప్రాంతానికి కరవు వస్తుందంటూ పైశాచికంతో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాప్తాడులో ఏర్పాటవుతున్న జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెల్లగొట్టి.. ఈప్రాంత ప్రజలకు వెన్నుపోటు పొడిచింది కూడా ఆయనేనన్నారు. టీడీపీ హయాంలో రోడ్లు మంజూరైతే కమీషన్ల కోసం పనులు చేయకుండా అడ్డుకున్న వెన్నుపోటుదారుడు కూడా ప్రకాష్ రెడ్డేనన్నారు. ఇలాంటి వ్యక్తి నోటి నుంచి వెన్నుపోటు అనే మాట రావడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే సునీత అన్నారు

# ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని విధ్వంసం సృష్టించారు

**వెన్నుపోటు అంటూ నాటకాలకు తెర లేపుతున్నారు**
**వైసీపీ నిరసన కార్యక్రమాలపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం**

ధర్మవరం, (చైతరన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డికి మించిన వెన్నుపోటు దారుడు మరొకరు ఉండరని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా అవినీతికి తావు లేకుండా పాలన సాగుతోందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంతో క్రమశిక్షణగా ఉండాలన్నారు. ఎక్కడ ఇబ్బందులు కలిగించకుండా కూలీలకు పనులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే కచ్చితంగా ప్రభుత్వం వైపు నుంచి చర్యలు ఉంటాయన్నారు. మరోవైపు వైసీపీ నాయకులు వెన్నుపోటు దినమంటూ చేపట్టిన కార్యక్రమంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత బాబాయిని గొడ్డలి పోటు వేసి కుటుంబం నుంచే వెన్నుపోటును ప్రారంభించారని శ్రీరామ్ అన్నారు. సొంత చెల్లి తల్లికి న్యాయం చేయకుండా తన స్వార్ధాన్ని చూసుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను ఐదేళ్లపాటు మోసం చేసి దగా చేసిన జగన్ రెడ్డికి ఇప్పుడు మాట్లాడే అర్హత కూడా లేదని శ్రీరామ్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతూ ఓవైపు అభివృద్ధి.. ఇంకోవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని శ్రీరామ్ అన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే అమలవుతున్నాయన్నారు. ఈ నెలలోనే అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు కూడా అమలు చేస్తారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా ఉంటుందన్నారు. ఈ ఏడాది కాలంలోనే 70శాతం హామీలు నెరవేర్చి.. ప్రజలకు ఒక మంచి పాలన అందిస్తుంటే, దొంగే దొంగ అన్నట్టుగా వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమాలు నిర్వహిస్తోందని శ్రీరామ్ అన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీకి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



# వెన్నుపోట్లలో ఆరితేరిన కిరాతకుడు జగన్ రెడ్డి

**ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ**

ఆలూరు, (చైతన్యరథం): వెన్ను పోటు రాజకీయాలు చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదేనని ఆలూరు టీడీపీ ఇంచార్జీ వీరభద్ర గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శివ కుమార్ స్థాపించిన వైసీపీ పార్టీని కబ్జా చేసిన చరిత్ర ఎవరిదని నిలదీశారు. స్వంత బాబాయిని గొడ్డలితో నరికి చంపిన కిరాతకులను కాపాడుతూ రక్త సంబంధానికి వెన్ను పోటు పొడిచింది జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. కుంభ కోణాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించడానికి జగన్ ధర్నాల పేరిట డ్రామాకు తెరలేపాడన్నారు. ఆస్తి కోసం చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. గత ప్రభుత్వం లో డీఎస్సీ హామీ పై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 70 శాతం హామీలు అమలు చేశారన్నారు.అమ్మకు వందనం, మహిళలకు ఆర్‌టీసీ బస్ లో ఉచిత ప్రయాణం వంటి కార్యక్రమాలు ఈ రెండు నెలల్లో అమలు చేస్తామన్నారు.దీపం క్రింద ఉచిత సిలిండర్లు,పించన్లు పెంపు,అన్న క్యాంటీన్లు కూటమి ప్రభుత్వం లో అమలు చేశామన్నారు.ఇన్ని చేసిన ఇంకా వెన్నుపోటు నిరసన కార్యక్రమం ఎలా చేస్తారని ప్రశ్నించారు. సమావేశంలో సర్పంచ్ నాగరాజు, టీడీపీ నాయకులు నరసప్ప,కొమ్ము రామాంజినేయులు,విశ్వేశ్వర స్వామి, బసప్ప, ముద్దు రంగ, గుల్యం రామాంజినేయులు, ఆంజనేయ, మల్లేష్, కిట్టు, రాము యాదవ్, హనుమప్ప పాల్గొన్నారు.






హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం టేకులోడు గ్రామం వద్ద డిఫెన్స్ అకాడమీ సంస్థ కోసంభూమిని పరిశీలిస్తున్న హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి అధికారులు సంస్థ ప్రతినిధులు

# రాష్ట్రంలో తిరుగులేని వెన్నుపోటుదారుడు జగన్

**శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్డే అంజినప్ప ధ్వజం**



పుట్టపర్తి, (చైతన్యరథం): రాష్ట్రంలో తిరుగులేని వెన్నుపోటుదారుడు జగన్ అని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్డే అంజినప్ప ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు.. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి.. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉంది.. జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి-సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రజల దృష్టి మళ్లించడానికే జగన్ ముఠా ధర్నాల డ్రామా



అనంతపురం, (చైతన్యరథం): వెన్నుపోటు, గొడ్డలి పోటుల పేటెంట్ జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులకే దక్కుతుందని జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దీన్ ధ్వజమెత్తారు. వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని గౌస్ మొద్దీన్ మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వెన్నుపోటు దినం పేరుతో వైసీపీ నాయకులు చేస్తున్న కార్యక్రమాలపై ఆయన మండిపడ్డారు. ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. సరిగ్గా ఏడాది క్రితం రాష్ట్రంలో రాక్షసపాలనకు ఎండ్ కార్డ్ పడిందని గౌస్ మొద్దీన్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించి, వేయించుకు తిన్న నేతలకు ఓటర్లు బుద్ధి చెప్పారన్నారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4 తేదీని వైఎస్సార్సీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. అల్లరి మూకలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 70 శాతం హామీల అమలు చేసిందన్నారు. అదే జగన్ తన ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ప్రజలకు ఎగనామం పెట్టారన్నారు. వైసీపీ కుంభకోణాల దృష్టి మళ్ళించడానికి జగన్ ముఠా కొత్త గ్రామాలకు తెరలేపిందని గౌస్ మొద్దీన్ తెలిపారు.



పెనుగొండ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి నాయకులు, కార్యకర్తలతో ఆయా గ్రామాలు, పంచాయతీలలో సమస్యల ప్రస్తావన చేయాల్సిన అభివృద్ధి పనులపై నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భావప్రకటనా స్వేచ్ఛకూ పరిమితి ఉంటుంది

## - శర్మిష్ట పనోలీకి బెయిల్ నిరాకరించిన కోల్‌కతా హైకోర్టు



కోల్‌కతా: న్యాయ విద్యార్థి శర్మిష్ట పనోలీకి కోల్‌కతా హైకోర్టులో ఊరట దక్కలేదు. తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆమె చేసిన అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో అభ్యంతరకర వ్యాఖ్యలతో వీడియో పోస్ట్ చేశారన్న ఆరోపణలపై అరెస్టయిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ట పనోలికి బెయిల్ ఇచ్చేందుకు మంగళవారం నాడు హైకోర్టు నిరాకరించింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆపరేషన్ సిందూర్‌పై సినీ ప్రముఖులు మౌనం వహించడంపై శర్మిష్ట చేసిన వ్యాఖ్యలను హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. స్వేచ్ఛగా మాట్లాడడం అంటే ఇదేనా అని మండిపడింది. భావ ప్రకటనా స్వేచ్ఛకూ ఒక పరిమితి ఉంటుందని.. వ్యక్తులు, మతపరమైన భావోద్వేగాలను గాయపరచ రాదని పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యం సంపూర్ణం కాదని.. మతపరమైన వ్యాఖ్యలతో ఎవరి మనోభావాలను దెబ్బతీసేందుకు ఈ హక్కు వీలు కల్పించలేదని గుర్తు ఉంచుకోవాలి అని హైకోర్టు హితవు పలికింది. ఆమెకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. ఒక వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యానించారు. వాక్ స్వాతంత్ర్యం ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. కానీ, ఇతరులను బాధపెట్టేలా మాట్లాడమని దాని అర్థం కాదు. మన దేశం వైవిధ్యభరితమైనది. అనేక కులాల, మతాల ప్రజలు ఇక్కడ కలిసి జీవిస్తున్నారు. అలాంటప్పుడు మనం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి” అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. శర్మిష్టకు మధ్యంతర బెయిల్ మంజూరుకు నిరాకరించిన కోర్టు.. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

కాగా.. ఉగ్రవాదులు పహల్గాంలో పురుషులపై జరిపిన మారణహోమం తర్వాత భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై కొందరు బాలీవుడ్ ప్రముఖులు మౌనాన్ని ప్రశ్నిస్తూ మే 14న శర్మిష్ట సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియో పోస్ట్ వివాదాస్పదంగా మారింది. ఆమె పోస్టుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత తన పోస్టులు, రీల్స్ తొలగించిన ఆమె క్షమాపణలు కోరారు. అయితే ఆమెను అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌లు రావడంతో కోల్‌కతా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి గత శుక్రవారంనాడు గురుగావ్‌లో ఆమెను అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచడంతో 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. కోల్‌కతా పోలీసుల చర్య వాక్‌స్వాతంత్ర్యానికి భంగం కలిగించేలా ఉందని టీఎంసీ ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఆమెను వెంటనే విడుదల చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే శర్మిష్ట పనోలీ బెయిల్ అభ్యర్ధనను నిరాకరించిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

# చైనా అడ్డుకున్నా టీఆర్‌ఎఫ్‌ను వదలం

## - అఖిలపక్ష దౌత్యబృంద సభ్యుడు శశిథరూర్



బ్రసిలియా: ఐరాస భద్రతా మండలి ఉగ్రజాబితాలో పడకుండా లష్కరే తయ్యిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్‌ఎఫ్)ను చైనా ఎంత కాపాడినా.. తాము మాత్రం వదిలి పెట్టబోమని అఖిలపక్ష దౌత్యబృంద సభ్యుడు, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తేల్చి చెప్పారు. తాము ఆ సంస్థపై వీలైనప్పుడల్లా ఐరాస ఆంక్షల కమిటీ దృష్టికి తీసుకొస్తామన్నారు. మండలి తీర్మానాలు, ప్రెస్ స్టేట్మెంట్లలో టీఆర్‌ఎప్ పేరును ప్రస్తావించేలా ప్రోత్సహిస్తామన్నారు. బ్రెజిల్ దౌత్యవేత్త, బ్రెజిల్ అధ్యక్షుడి ప్రధాన సలహాదారుడు సెల్సో అమోరిమ్‌తో జరిపిన సమావేశంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వెనుక ఉన్న లష్కరే తొయిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)ను చైనా కాపాడుతోందని శశిథరూర్ మండిపడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం చైనా అండతో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలోనూ, ప్రెస్‌నోట్లలోనూ టీఆర్‌ఎఫ్ పేరును తప్పించిందని అన్నారు. ఐక్యరాజ్యసమితి ఆంక్షల కమిటీకి టీఆర్‌ఎఫ్‌కు సంబంధించిన సాక్ష్యాలను పలుమార్లు సమర్పించామని, ప్రతి సందర్భంలోనూ తన మిత్రదేశం పాకిస్థాన్‌కు అండగా నిలుస్తూ టీఆర్‌ఎఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా చైనా అడ్డుకుంటోందని శశిథరూర్ వివరించారు. లష్కరే తొయిబా ఏర్పాటు చేసిన టీఆర్‌ఎఫ్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజే దాడికి తామే బాధ్యులమని ప్రకటించిందని, అయితే ఇందువల్ల తలెత్తే పరిణామాల గుర్తించి పాక్‌లోని సోషల్ మీడియా హ్యాండిలర్స్ గుర్తించి దానిని డిలీట్ చేశారని చెప్పారు. భద్రతామండలి ప్రెస్‌నోట్‌లోనూ టీఆర్‌ఎఫ్ ప్రస్తావన చేర్చాలని ఇండియా పదేపదే కోరినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వం చైనాలోని తమ మిత్రుల అండతో ఆ పేరును తప్పించిందని, కనీసం దాని ప్రస్తావన కూడా లేదని వివరించారు. ఈ పద్ధతి మారాలంటే భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ ఉండాలన్నారు. ఐరాస భద్రతా మండలి పునర్ వ్యవస్థీకరణ కూడా అవసరమని థరూర్ వ్యాఖ్యానించారు.

ఇక తరచూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాను భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణ జరిపించానని చెప్పుకోవడంపై థరూర్ స్పందించారు. తమ విషయంలో ఒకరు వచ్చి మధ్యవర్తిత్వం చేయాల్సిన అవసరం లేదన్నారు. ఒకవేళ పాకిస్థాన్‌కు ఏమైనా అవసరం ఉండొచ్చేమోనని పేర్కొన్నారు. మాకు ఎవరూ ఘర్షణను ఆపమని హితవు పలకాల్సిన అవసరం లేదు. పాకిస్థాన్‌కు ఆ అవసరం ఉందేమో. మేము యుద్ధాన్ని కోరుకోవడం లేదని థరూర్ వ్యాఖ్యానించారు.

ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌కు చెందిన దౌత్య బృందాలు ప్రపంచంలోని పలు దేశాల్లో పర్యటించి పరిస్థితిని వివరిస్తున్నాయి. ఈక్రమంలో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం బ్రెజిల్లో పర్యటిస్తోంది. ఈ బృందం బుధవారం అమెరికాకు చేరుకోనుంది.

# ఉగ్రవాదులతో లింకులు..

## - జమ్ముకశ్మీర్‌లో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు

శ్రీనగర్: ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై జమ్మూకశ్మీర్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముగ్గురు ఉద్యోగులకు లష్కరే తయ్యిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో పోలీస్ కానిస్టేబుల్ మాలిక్ ఇష్ఫాక్ నసీర్, స్కూల్ టీచర్ అజాజ్ అహ్మద్, ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ వసీం అహ్మద్‌ఖాన్ ఉన్నారు. జాతీయ భద్రతా ప్రయోజనాలరీత్యా వీరిని తొలగిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. లెఫ్టినెంట్ గవర్నర్ కార్యవర్గం ఇప్పటివరకు 75 మంది గవర్నమెంట్ ఉద్యోగులకు ఉగ్రవాదులతో సంబందాలు ఉన్నట్లు గుర్తించి.. వారిని తొలగించింది.

**అతడు పోలీస్.. సోదరుడు ఉగ్రవాది**

మాలిక్ ఇష్ఫాక్ 2007లో కానిస్టేబుల్‌గా బాధ్యతలు స్వీకరించాడు. అతడి సోదరుడు మాలిక్ ఆసీఫ్ పాక్ శిక్షణ పొందిన లష్కరే ఉగ్రవాది. 2018లో జరిగిన ఓ ఎన్కౌంటర్‌లో అతడిని మట్టుబెట్టారు. సోదరుడి మరణం తర్వాత కూడా ఇష్ఫాక్ ఉగ్ర కార్యకలాపాలను కొనసాగించాడు. ఉగ్రవాదులకు ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను ఎక్కడ జారవిడవాలో పొజిషన్లను గుర్తించేవాడు. ఇక అక్కడికి చేరిన ఆయుదాలను గుర్తించి.. జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదులకు చేరవేసేవాడు. 2021లో తొలిసారి ఆయుధాలు, పేలుడు పదార్థాల చేరవేత కేసులో ఇతడికి లష్కరేతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**పైకి టీచర్.. లోపల హిజ్బుల్ కార్యకర్త**

అజాజ్ అహ్మద్ 2011లో విద్యాశాఖలో టీచర్‌గా ఉద్యోగంలో చేరాడు. అతడు హిజ్బుల్ ముజాహిద్దీన్ సంస్థకు ఆయుధాలు, ప్రచార సామగ్రిని స్మగ్లింగ్ చేసేవాడు. 2023లో పోలీసులు నిర్వహించిన సాధారణ తనిఖీల్లో అతడు, అతడి మిత్రుడు దొరికిపోయారు. అతడికి పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్లోని హిజ్బుల్ ఆపరేటర్ అబిద్ రంజాన్ షేక్ నుంచి ఆయుధాలు వచ్చినట్లు గుర్తించారు. గత కొన్నేళ్లుగా అతడు ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొంటున్నాడు. హిజ్బుల్‌కు కాశ్మీర్లోని పూంచ్‌లో నమ్మకమైన కార్యకర్తగా ఎదిగాడు.

**సుజాత్ బుఖారీ హత్య కుట్రలో నిందితుడు..**

ఇక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న వసీం అహ్మద్‌ఖాన్.. హిజ్బుల్ సంస్థల కోసం పనిచేస్తున్నాడు. జమ్మూ కశ్మీర్లో సంచలనం సృష్టించిన జర్నలిస్ట్ సుజాత్ బుఖారీ, ఆయన అంగరక్షకుడి హత్య కుట్రలో ఇతడి హస్తం ఉంది. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఘటనా స్థలం నుంచి తప్పించేందుకు ఇతడే సాయం చేసినట్లు గుర్తించారు. 2018లో ఆగస్టులో శ్రీనగర్‌లోని బట్మాలూ వద్ద ఉగ్రదాడిపై విచారణ సమయంలో ఇతడిని తొలిసారి అరెస్ట్ చేశారు.

# జరిగిన నష్టం కాదు.. సాధించిన ఫలితమే ముఖ్యం

## - సీడీఎస్ అనిల్ చౌహాన్

పూణే: ఆపరేషన్ సిందూర్‌లో జరిగిన నష్టం కంటే.. ఎంత మేరకు ఫలితాన్ని సాధించామనేదే ముఖ్యమని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. మంగళవారం నాడు మహారాష్ట్ర పూణేలోని సావిత్రిబాయి పూలే యూనివర్సిటీలో భవిష్యత్తు యుద్ధాలు, యుద్ధక్షేత్రాలు.. అనే అంశంపై ప్రసంగించిన సీడీఎస్ జనరల్ చౌహాన్.. అంతర్జాతీయంగా సంఘర్షణల స్వభావం, పెరుగుతున్న సాంకేతిక ముప్పు, భారత్ సుదీర్ఘ కాలంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న తీరును వివరించారు.

పహల్గాం ఉగ్రదాడికి ముందు భారత్‌పైనా, హిందువులపైనా పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్ విషం చిమ్మారని అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతు ఇస్తోందని, భారత్‌లో రక్తపాతం సృష్టించడమే వారి విధానమని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ.. నష్టాలు ముఖ్యం కాదని, తుది ఫలితం ఏమిటన్నదే ప్రధానమన్నారు. ఇక నష్టాల గురించి నన్ను అడిగితే.. అవి ముఖ్యం కాదు. ఎలా స్పందించాం.. ఫలితం ఏంటన్నదే ముఖ్యం. నష్టాలు, ఎదురుదెబ్బలు అనేవి సైన్యంపై ప్రభావం చూపవు. యుద్ధంలో.. ఎదురుదెబ్బలు ఎదురైనా మనోబలం ఎంతో ముఖ్యమని అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. భారత్‌పై మరిన్ని ఉగ్రదాడులు జరగకుండా ఉండే క్రమంలో పాకిస్థాన్‌లోకి చొచ్చుకుని వెళ్లి మరీ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామన్నారు.

పహల్గాం ఉగ్రదాడిని ఆయన అత్యంత క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ఈ చర్యను అధునిక ప్రపంచం ఏ మాత్రం ఒప్పుకోదని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడుతున్న పాకిస్థాన్‌పై భారత్ ప్రజల్లో మరింత అసహనం వ్యక్తమయ్యే అవకాశాలున్నాయన్నారు. ఈ పహల్గాం దాడిలో ఉగ్రవాదులు మతం అడిగి మరీ.. వారి కుటుంబసభ్యుల ఎదటే కాల్పులు జరిపారని గుర్తు చేశారు. దేశంలో జరిగిన ఉగ్రవాదుల చర్యల కారణంగా భారత్‌లో దాదాపు 20 వేల మందికిపైగా మరణించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఇటీవల సింగపూర్‌లో ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో భారత్ ఆరు యుద్ధ విమానాలు కోల్పోయిందంటూ పాక్ చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. యుద్ధ విమానాలు కోల్పోయిన మాట వాస్తవమే అని పరోక్షంగా చెప్పారు. అయితే ఎన్ని అనే సంఖ్యను మ్మాత్రం ఆయన స్పష్టం చేయలేదు. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. ఈ దాడి ఘటనకు పాకిస్థాన్ కారణమనే స్పష్టమైన సాక్ష్యాలను భారత్ సంపాదించి.. ప్రపంచం ముందు ఉంచింది. అంతేకాకుండా పాకిస్థాన్‌పై తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా ఆంక్షలు విధించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి. సరిగ్గా అలాంటి వేళ.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత ఆర్మీ విరుచుకుపడింది. ఈ దాడిలో పాక్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించిన విషయం తెలిసిందే.

# 1వ తరగతి నుంచే బేసిక్ మిలటరీ శిక్షణ

## - మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ముంబై: మహారాష్ట్రలో ఇకపై 1వ తరగతి నుంచే విద్యార్థులకు బేసిక్ మిలిటరీ శిక్షణనివ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, శారీరక వ్యాయామం వంటి సద్గుణాలు పెంపొందించడానికి బేసిక్ మిలిటరీ శిక్షణ ఇస్తామని మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే పేర్కొన్నారు. దీనిద్వారా అత్యతసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే విషయంపై వారికి అవగాహన ఉంటుందన్నారు. దీనికోసం విద్యార్థులకు మాజీ సైనికులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో మాజీ సైనికులు విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశం పట్ల ప్రేమ పెరుగుతుందని వ్యాఖ్యానించారు.

ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సానుకూలంగా స్పందించారని విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలుచేయడానికి క్రీడా ఉపాధ్యాయులు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ), స్కౌట్స్, గైడ్స్‌తో పాటు 2.5 లక్షల మంది రిటైర్డ్ సైనికుల సహాయం తీసుకుంటామని దాదా భూసే పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈ ప్రతిపాదనను తీసుకువచ్చినట్లు తెలిపారు.

# కనికరించని ఇజ్రాయెల్

### మానవతా సహాయక కేంద్రం వద్ద దాడి - 27మంది మృతి.. పలువురికి తీవ్ర గాయాలు



గాజాపై ఇజ్రాయెల్ ఏమాత్రం కనికరం చూపడం లేదు. మానవతా సహాయక కేంద్రం వద్ద ఐడీఎఫ్ దళాలు మరోసారి దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో మరో 27మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్లకొద్దీ ప్రజలు తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. గాజా దక్షిణ ప్రాంతంలోని సహాయ కేంద్రం వద్ద మానవతా సహాయ పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. అదే సమయంలో కాల్పుల మోత మోగింది. ఈ ఘటనలో 27మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. గత మూడు రోజులుగా సహాయ కేంద్రాల వద్ద దాడులు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. రఫాలో గాజా హ్యుమానిటేరియన్ ఫౌండేషన్ మానవతా సహాయ పంపిణీ కేంద్రం సమీపంలో ఇటీవల ఈ దాడులు జరిగాయి.

ఘటన సమయంలో వేలాదిమంది పాలస్తీనియన్లు మానవతా సాయం తీసుకోవడం కోసం అక్కడ ఉన్నారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ దాడులు జరిపింది.

ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా.. వందకు పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఆకలితో అలమటిస్తున్న పౌరులపై దాడులు చేయడాన్ని హమాస్ తీవ్రంగా ఖండించింది. రఫాలోని తమ ఆస్పత్రిలో ఇప్పటివరకు 180మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని.. 19మంది అక్కడికి చేరుకునేలోపే మృతి చెందారని అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ ప్రతినిధి ఒకరు మీడియాకు వెల్లడించారు. మరికొందరికి తక్షణ వైద్యం అవసరమని తెలిపారు. కాగా.. 2023 అక్టోబరు నుంచి ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య జరుగుతున్న పోరులో గాజాలో 54 వేలమంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఇటీవల మానవతా సాయాన్ని పరిమితంగా అందించేందుకు ఇజ్రాయెల్ అనుమతిచ్చింది. ఈ క్రమంలోనే జరిగిన దాడుల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం.

# భారత్‌ను టార్గెట్ చేసేవారితో అంటకాగొద్దు

### - కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్

భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూఢిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వకమైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంతదూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన



సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీసెమిట్లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు.

కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవా దులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రిటైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరపున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు. దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. కెనడా ప్రధానిగా ఉన్న మార్క్ కార్నీ ఎన్నికయిన తర్వాత ఆయన మాట్లాడుతూ... భారత్‌తో సంబంధాలు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు.

# రష్యాకు షాకిచ్చింది ఇతగాడే

### ఆపరేషన్ రూపకర్తగా డెయిలీ మెయిల్ కథనం

ఆపరేషన్ స్పైడర్స్ వెబ్‌తో రష్యాను కోలుకోలేని విధంగా దెబ్బతీసిన వ్యక్తి పేరును డెయిలీ మెయిల్ కథనంలో వెల్లడించింది. అతడి పేరు ఆర్టమ్ టిమోఫీవ్‌గా రష్యా నిఘా వర్గాలు గుర్తించినట్లు పేర్కొంది. అతడి కోసం దేశం మొత్తం గాలిస్తోందని పేర్కొంది. ఈ మిస్టరీ మ్యాన్‌ను ఉక్రెయిన్ సీక్రెట్ ఏజెంట్‌గా నిర్ధరించింది. ఆర్టమ్ రష్యాలో ఉండి ఈ కుట్రకు మాస్టర్ మైండ్‌గా వ్యవహరించాడని భావిస్తోంది. అతడిని అరెస్ట్ చేయడం ఇప్పుడు ఆ దేశానికి మొదటి ప్రాధాన్యంగా మారింది. ఆర్టమ్ ఉక్రెయిన్లోని జైటోమిర్ నగరంలో జన్మించాడు. తర్వాత కీవ్‌లో కొన్నాళ్లున్నాడు. తర్వాత వ్యాపారం పేరిట చెల్యాబిన్స్కి వెళ్లి స్థిరపడ్డాడు. తాజాగా ఆపరేషన్ స్పైడర్స్ వెబ్ మొదటినుంచి అతడు స్లీపర్ సెల్‌లా వ్యవహరించాడట. ఈ డ్రోన్లను వైమానిక స్థావరాల వద్దకు చేర్చడానికి నలుగురు హెవీ గూడ్స్ డ్రైవర్లను ఎంచుకొన్నాడు. చెక్క ఫామ్ హౌస్‌లను వేర్వేరు ప్రాంతాలకు తరలించాలని చెప్పి నియమించుకొన్నాడు. ఆ ఇళ్ల పైకప్పుల కిందే డ్రోన్లు ఉన్నట్లు ఎస్బీయూ చెబుతోంది. ఆ ట్రక్కులు కూడా ఆర్టమ్ పేరిటే రిజిస్టర్ అయినట్లు గుర్తించారు. రష్యా దర్యాప్తు బృందం అలెగ్జాండర్ అనే 55 ఏళ్ల డ్రైవర్ను ప్రశ్నించగా... మరిన్ని



విషయాలు బయటకొచ్చాయి. మురుమాని ప్రాంతానికి ఫామ్ హౌస్‌ను తరలించాలని తనకు ఆర్టమ్ అనే వ్యాపారి చెప్పినట్లు పేర్కొన్నాడు. ఆ తర్వాత లారీని ఒలెన్య ఎయిర్ బేస్ సమీపంలోని రోస్నెఫ్ట్ పెట్రోల్ స్టేషన్ వద్ద ఆపాలని మరో వ్యక్తి సూచించారన్నాడు.

46 ఏళ్ల మరో డ్రైవర్ సెర్గీ కూడా మాడ్యులర్ హౌస్‌ను ర్యాజన్ ప్రాంతానికి తీసుకెళ్లాలని తనకు చెప్పారన్నారు. అతడికి ఎక్కడ ఆపాలో సూచనలు వచ్చాయి. కానీ, అగే లోపే.. ట్రక్కు వెనక ఉన్న పైకప్పు బద్దలై.. డ్రోన్లు గాల్లోకి లేచి వాయుసేన స్థావరం వైపు వెళ్లాయట. మిగిలిన డ్రైవర్లకు కూడా ఆర్టిమ్ నుంచే సూచనలు అందాయట. ఒక్కో ఎయిర్ బేస్‌పై కనీసం 30 డ్రోన్లు దాడి చేసినట్లు భావిస్తున్నారు.

ఆపరేషన్ స్పైడర్స్ వెబ్‌లో రష్యాకు చెందిన మొత్తం 41 బాంబర్ విమానాలను ఉక్రెయిన్ పేల్చేసింది. ఆ దేశ వ్యూహాత్మక బాంబర్లలో ఇవి 34 శాతానికి సమానం. ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద కోవర్ట్ ఆపరేషన్‌గా దీనిని భావిస్తున్నారు. ఈ దాడికి ఫస్ట్‌పర్సన్ వ్యూ ఆత్మాహుతి డ్రోన్లను ఉక్రెయిన్ వినియోగించింది.

## 24గంటల్లో .. 1430 ఉక్రెయిన్ సైనికులు హతం: రష్యా



ఒక వైపు రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం చర్చలకు సన్నాహాలు జరుగుతున్నప్పటికీ మరోవైపు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గత 24 గంటల్లో ఉక్రెయిన్‌పై తమ బలగాలు చేసిన దాడుల్లో 1,430 మందికి పైగా ఆ దేశ సైనికులు ప్రాణాలు కోల్పోయినట్టు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కీవ్‌లో డ్రోన్లు, క్షిపణలు, సాయుధ పోరాట వాహనాలు, ఫిరంగి తుపాకులను ధ్వంసం చేశామన్నారు. మరోవైపు మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో తమ సైన్యం దాదాపు 1 మిలియన్ రష్యన్ సైనికులను హతమార్చిందని ఉక్రెయిన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ ఆఫీస్ ప్రకటించింది. యుద్ధంలో మొత్తం 9,90,800 మంది రష్యన్ సైనికులు మరణించారని.. అందులో 1,100 మంది సైనికులు గత 24 గంటల్లో మరణించారని పేర్కొంది. తమ దాడుల్లో రష్యా 10,881 ట్యాంకులు, 22,671 సాయుధ పోరాట వాహనాలు, 50,607 ఇంధన ట్యాంకులు, 28,623 ఫిరంగి వ్యవస్థలు, 1,402 బహుళ ప్రయోగ రాకెట్ వ్యవస్థలు, 1,176 వైమానిక రక్షణ వ్యవస్థలు, 384 విమానాలు, 41 యుద్ధ విమానాలు, 336 హెలికాప్టర్లు, 38,748 డ్రోన్లు, 28 నౌకలు, ఒక జలాంతర్గామిని కోల్పోయిందని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్ సిరగాన్ ప్యాలెస్‌లో తుర్కియే విదేశాంగశాఖ మంత్రి హకన్ ఫిదాన్ అధ్యక్షతన సోమవారం రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ షరతులపై వారు చర్చించారు. అవి ఫలితమిచ్చినట్టు ఏ వర్గమూ ప్రకటించలేదు. ఈ చర్చలకు ముందు ఉక్రెయిన్ రష్యాపై అతి పెద్ద దాడి చేయడం గమనార్హం. దీనికి ప్రతిగా మాస్కో సైతం ఉక్రెయిన్‌లో 1,000 కిలోమీటర్ల దూరం వెళ్లి.. 472 డ్రోన్లతో విరుచుకుపడింది.

## పాక్‌లో భూకంప అలజడి..

### హడావుడిలో 200మంది ఖైదీల పరారీ

పాకిస్థాన్‌లోని ఒక జైలునుంచి 200 మందికి పైగా ఖైదీలు పరారయ్యారు. సోమవారం ఆ ప్రాంతంలో భూకంపం రావడంతో అక్కడ ఉన్న గోడ కూలిపోయింది. దీన్ని అదునుగా భావించిన ఖైదీలు జైలునుంచి తప్పించుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... కరాచీలోని మలీర్ జైలులో ఈ ఘటన చోటుచేసుకుంది. సోమవారం ఇక్కడ మూడుసార్లు స్వల్పంగా భూ ప్రకంపనలు సంభవించాయి. దీని కారణంగా జైలులోని కొన్ని గోడలకు పగుళ్లు రాగా... మరికొన్ని కుప్పకూలాయి. దీంతో 600 నుంచి వెయ్యిమందికి పైగా ఖైదీలను వారి బ్యారక్లనుంచి వేరేచోటుకి అధికారులు తరలించారు. ఈక్రమంలోనే అధికారుల కళ్లుగప్పి ఖైదీలు తప్పించుకున్నారు. ఆ సమయంలో పలువురు ఖైదీలు అక్కడి అధికారుల వద్ద ఉన్న ఆయుధాలు లాక్కుని వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒక ఖైదీ మరణించగా.. నలుగురు అధికారులు గాయపడ్డారు.

ఖైదీల పరారీ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఖైదీలను తిరిగి పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. జాతీయ రహదారితో సహా పలు మార్గాలను మూసివేశారు. వారిని పట్టుకునేందుకు స్థానికుల సాయం తీసుకుంటున్నట్లు ఓ అధికారి తెలిపారు. ఈనేపథ్యంలో 80 మందిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కాగా.. ఈ జైలులో మాదకద్రవ్యాల సంబంధిత కేసుల్లోని నేరస్థులు పెద్దసంఖ్యలో ఉన్నారని మరో అధికారి వెల్లడించారు. పారిపోయిన వారిలో డ్రగ్స్ నేరస్థులు, మానసికంగా సరిగా లేనివారే ఎక్కువగా ఉన్నారన్నారు.

స్పోర్ట్స్ చైతన్యరథం

# ఆర్‌సీబీదే కిరీటం

## కన్నీటి పర్యంతమైన విరాట్ కోహ్లీ! - 18 ఏళ్ల నిరీక్షణకు తెర - 2025 ఐపీఎల్ విజేతగా కోహ్లీ టీం

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజేతగా నిలిచింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి టైటిల్‌ను ముద్దాడింది. మంగళవారం జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 6 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. ఈ విజయంతో విరాట్ కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. జోష్ హజెల్ వుడ్ ఆఖరి ఓవర్ పూర్తవ్వకముందే.. ఆర్‌సీబీ విజయం లాంఛనమవ్వగా.. కోహ్లీ చిన్నపిల్లాడిలా ఏడ్చాడు. ఆర్‌సీబీ విజయం ఖాయం కాగానే.. నేల కూలిన విరాట్.. కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 18 ఏళ్లుగా ఆర్‌సీబీకే ఆడుతున్న విరాట్ కోహ్లీ.. మూడు ఫైనల్స్(2009, 2011, 2016) తర్వాత తన కలను సాకారం చేసుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/40), కైల్ జెమీసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.

అనంతరం 20 ఓవర్లలో పంజాబ్ 7 వికెట్లకు 184 పరుగులే చేసి ఓటమిపాలైంది. శశాంక్ సింగ్(29 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(2/38), కృనాల్ పాండ్యా(2/17) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ తీసారు.

### మలుపు తిప్పిన కృనాల్ పాండ్యా

191 పరుగుల లక్ష్యచేధనలో దిగిన పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(24), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(26) శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 43 పరుగుల జోడించారు. ఈ జోడీని హజెల్ వుడ్ విడదీసాడు. ప్రియాన్ష్ ఆర్య ఇచ్చిన క్యాచ్‌ను ఫిల్ సాల్ట్ బౌండరీ లైన్‌పై అద్భుతంగా అందుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన జోష్ ఇంగ్లీస్ దూకుడుగా ఆడాడు. దాంతో పవర్ ప్లేలో పంజాబ్ కింగ్స్ వికెట్ నష్టానికి 52 పరుగులు చేసింది. దూకుడుగా ఆడుతున్న ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌ను కృనాల్ పాండ్యా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్(1) రొమారియో షెపర్డ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

### వరుసగా వికెట్లు కోల్పోయిన పంజాబ్..

ఆ తర్వాత వచ్చిన నెహాల్ వధేరా జిడ్డు బ్యాటింగ్ చేయగా.. జోష్ ఇంగ్లీస్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. అతన్ని కృనాల్ పాండ్యా ఔట్ చేయగా.. నెహాల్ వధేరా(15)ను భువనేశ్వర్ కుమార్ పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన మార్కస్ స్టోయినీస్ భారీ సిక్సర్ బాది మరుసటి బంతికి క్యాచ్ ఔటయ్యాడు. అజ్మతుల్లా ఒమర్జాయ్(1)ను యశ్ దయాల్ ఔట్ చేయడంతో మ్యాచ్ ఆర్‌సీబీ వైపు మళ్లింది. చివర్లో శశాంక్ సింగ్ సిక్సర్, బౌండరీతో ఆశలు రెకెత్తించినా.. ఆఖరి ఓవర్‌ను హజెల్ వుడ్ కట్టుదిట్టంగా వేసి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.














# ఆ డిమాండ్ సబబే!

నటీనటులు 8 గంటలు మాత్రమే షూటింగులో పాల్గొంటామని డిమాండ్ చేయడంలో తప్పు లేదన్నారు స్టార్ దర్శకుడు మణిరత్నం. ప్రస్తుతం సినీప్రియులంతా ఎదురుచూస్తోన్న 'థగ్ లైఫ్' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. గత కొన్ని రోజులుగా వర్కింగ్ అవర్స్ అనేది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. దీపికా పదుకొణె దీని కారణంగా ఓ భారీ ప్రాజెక్టును వదులుకున్నారని వార్తలు వస్తోన్న నేపథ్యంలో మణిరత్నం దీని గురించి మాట్లాడారు. అలాగే మరికొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "ఇది సరైన డిమాండే అని భావిస్తాను. ఇంకా చెప్పాలంటే అలా అడిగే స్థితిలో నటీనటులు ఉన్నందుకు సంతోషిస్తు న్నాను. ఒక దర్శకుడిగా నేను ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాను. అలా అడగడంలో తప్పు లేదు. అది అవసరమైన విషయమే. దానికి ప్రాధాన్యం ఉండాలని భావిస్తున్నా. అందరూ దాన్ని అంగీకరించాలి. అర్థం చేసు కోవాలి" అని అన్నారు. -రజనీకాంత్‌తో మరో సినిమా తీయనున్నట్లు వస్తోన్న



వార్తలపైనా మణిరత్నం స్పందించారు. వీరిద్దరూ కలిసి 1991లో 'దళపతి' చేశారు. రెండేళ్ల క్రితం 'పొన్నియిన్ సెల్వన్ 2' ఆడియో లాంచ్‌లో రజనీకాంత్ సందడి చేయడంతో వీరి కాంబోలో మరోసారి సినిమా రానుందని ఊహాగానాలు మొదలయ్యాయి. వీటిపై దర్శకుడు స్పందిస్తూ.. "మీరు ఈ విషయాన్ని రజనీకాంత్‌ను అడగాలి. లేదంటే వేచి చూడాలి. ఏం జరుగుతుందో మనకు తెలియదు" అన్నారు. 'థగ్ లైఫ్' తర్వాత కొన్ని రోజులు విరామం తీసుకునే ఆలోచనలో ఉన్నట్టు మణిరత్నం చెప్పారు. "ఈ సినిమా తర్వాత నేను కొంతకాలం విరామం తీసుకునేందుకు ప్లాన్ చేస్తున్నా. నా దగ్గర ప్రస్తుతం నాలుగు స్క్రిప్టులు ఉన్నాయి. కానీ వాటిలో ఏదీ పూర్తిగా సిద్ధం కాలేదు. అన్నీ గొప్ప కథలే" అని చెప్పారు. కమల్ హాసన్ -మణిరత్నం కాంబోలో భారీస్థాయిలో రూపొందిన థగ్ లైఫ్ -జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## బ్లో అప్





# 16న టీజర్‌తో ది రాజా సాబ్

ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్. భారీ అంచనాల మధ్య రానున్న మూవీ అప్డేట్‌లో భాగంగా టీజర్‌ను జూన్ 16న ఇవ్వనున్నట్లు నిర్మాణ సంస్థ ప్రకటించింది. అలాగే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్ దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ దర్శకుడు మారుతీ పోస్ట్ పెట్టారు. 'మీ అందరికీ ప్రామిస్ చేసినట్లే మీరు కోరుకున్నట్టు ప్రభాస్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూస్తారు. ఆరోజు అభిమానులకు పండగే. మీలో జోష్ నింపేందుకు మరిన్ని అప్డేట్స్ రానున్నాయి అని క్యాప్షన్ పెట్టారు. మారుతి -ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. తమన్ ఇప్పటికే ఈ సినిమాలో నాలుగు పాటలు పూర్తి చేసినట్టు ఆయన చెప్పారు. వైవిధ్యమైన థీమ్స్ వీటిని డిజైన్ చేసినట్టు వెల్లడించారు.


## మా నాన్న త్యాగఫలితమే నేను

మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప'. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణుపై కన్నప్ప స్టోరీ' అంటూ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఇందులో మోహన్ బాబు గురించి చెప్పారు. ఎంతో కష్టపడి, ఎన్నో త్యాగాలు చేసివారిని పెంచారని వివరించారు. నెటిజన్లను కూడా వారి జీవితంలో కన్నప్ప ఎవరో వివరిస్తూ వీడియో పంపాల్సిందిగా కోరారు.



# హిట్ డైరెక్టర్‌తో యంగ్ హీరో

శ్రీకాంత్ తనయుడిగా ఇండస్ట్రీకి పరిచయమై ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు నటుడు రోషన్. ఇప్పుడీ యంగ్ హీరో విజయవంతమైన 'హిట్' సిరీస్ సినిమాలతో సినీప్రియులకు చేరువైన శైలేశ్ కొలను దర్శకత్వంలో నటిస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే 'హిట్ 3'తో విజయాన్ని అందుకున్నారు శైలేశ్.. ఇప్పుడు రోషన్‌తో ఓ ప్రేమ కథను రూపొందించనున్నట్లు బాక్సాఫీస్ వద్ద టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మించనున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం రోషన్ రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న 'ఛాంపియన్'లో నటిస్తున్నారు. స్పోర్ట్స్ నేపథ్యంలో ఇది రానుంది. 70 శాతం షూటింగ్ పూర్తయింది. అలాగే మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో రానున్న 'వృషభ'లోనూ రోషన్ నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని



నందకిషోర్ తెరకెక్కిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే భావోద్వేగాలను చూపుతూ కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్ పతాకంపై ఏక్తాకపూర్, విశాల్ గుర్నాని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## నేను లక్కీఫెలోని..

"నిజం చెప్పాలంటే నా చిన్నప్పటి నుంచి ఈ రంగంలోకి అడుగుపెడతానని ఎప్పుడూ ఊహించలేదు. అసలు నటన అనేది నా ప్రణాళికలోనే లేదు. కానీ ఈ వృత్తి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే.. నేను ఆ రోజు ధైర్యంతో ఒక్క అడుగు ముందుకు వేసినందుకు సంతోషంగా ఉంది. నా కెరీర్ని అర్థవంతమైన మార్గంలో తీసుకెళ్తున్న ఇలాంటి రంగంలో నేనూ భాగమైనందుకు ఎంత అదృష్టవంతురాలినో ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది".

"ఇన్నేళ్ల నా సినీప్రయాణంలో విజయాలు, విమర్శలు, ఒత్తిళ్లు చాలానే ఉన్నాయి. కానీ జీవితంలో ఏదీ శాశ్వతం కాదని నాకు తెలుసు. ఈ విషయం గురించి నేను ఇంతక ముందు కూడా మాట్లాడాను. ఒక రోజు మనం అనుకున్నట్లుగా ఉండకపోవచ్చు. మరుసటి రోజు మాత్రం అంతా మారిపోతుంది. జీవితంలో ఏం జరిగినా ఈ రోజు గడిచిపోతుందనే నమ్మకంతో ఉండాలి. దీంతో పాటు నిన్ను నమ్మే వ్యక్తులు నీ చుట్టూ ఉండాలి. ఈ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా నా కుటుంబం, స్నేహితుల నుంచి కచ్చితంగా నాకు మద్దతు ఉంటుంది. ఒడుదొడుకులను ఎదుర్కోవడంలో ఎప్పుడూ అండగా ఉంటారు. అందుకే విమర్శలయినా, విజయమైనా ప్రతి క్షణాన్ని ఆస్వాదించడానికే ప్రయత్నిస్తుంటా" అంటోంది రష్మిక మందన్నా.

# రెండోవారంనుంచి షూట్ స్టార్ట్

పవన్ కళ్యాణ్‌నుంచి రానున్న చిత్రాల్లో మంచి హైప్ తెచ్చుకున్న చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్". భీమ్లానాయక్ తర్వాత ఆయననుంచి మరో పోలీస్ డ్రామాగా వస్తున్న చిత్రమిది. ఇదివరకే కొంతమేర కంప్లీటైంది. ఇప్పుడు ఈ షూటింగ్ మళ్ళీ పునః ప్రారంభం కాబోతుందని మేకర్స్ రీసెంట్‌గానే అనౌన్స్ చేశారు. లేటెస్ట్‌గా దర్శకుడు హరీష్ శంకర్ నుంచి కూడా ఒక సాలిడ్ అప్డేట్ వచ్చేసింది. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జూన్ రెండోవారం నుంచి మొదలు కాబోతుందని క్లారిటీ ఇచ్చారు. సో ఉస్తాద్ ఇంకొన్ని రోజుల్లో సెట్స్‌లో దిగనున్నాడని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ప్రాజెక్టు ఇది.

